ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
క్యాజుయల్ 99 అం॥ వరకు
కంటాక్టు కాలం అం, 1కి / 4-00
(100 అం, 12 నెలలు ,, 3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు ,, 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,, 4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110034

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు . 2-25

సంపుటి: 1 సంచిక: 131 :: సికిందరాబాద్, 11-2-1961 శనివారం :: 6 పేజీలు: 7 నయాపైసలు

సహచరులతోసహా కటాంగా జైలునుంచి లుముంబా పరారీ

పట్టియిచ్చేవారికి బహుమతి యిస్తానని షోంబే ప్రభుత్వం ప్రకటన

మరణానంతరం మానవ సేవ

అహమ్మదాబాదు ఫిబ్రవరి 9

మరణా నంతరం గూడా మానవసేవ సాధ్యమేనని గుజరాతు గవర్నరు, ముఖ్య మంత్రుల అపూర్వ దాతృత్వం నిరూపించింది.

స్థానిక వైద్యాలయ శతవార్షిక సభలో ప్రసంగిస్తూ గుజరాతు ముఖ్య మంత్రి శ్రీ జీవరాజ్ మెహతా మరణానంతరం తన మృతదేహాన్ని శవపరీక్షార్థయోగాలకు ఉపయోగించేందుకు వీలుగా వైద్యాలయానికి వప్పగించ వలసినదిగా తన కుటుంబీకులను కోరినట్టు వెల్లడించారు.

గవర్నర్ శ్రీ నవాజ్ జంగు మరణానంతరం తన కండ్లను నేత్ర నిధికి సమర్పించేందుకు ఏర్పాటు చేసిన విషయాన్ని గూడా వారీ సందర్భంలో పేర్కొన్నారు.

తాము చేసిన హత్యను కప్పిపుచ్చుకోటానికి కటాంగాప్రభుత్వమే 'పరారీ కథనం' అల్లినట్లు భావన

ఎలిజబెత్‌విల్లీ, ఫిబ్రవరి 10

కావలాదారులను గాయపరచి, తాళ్ళతో కట్టి పడవేసి పాట్రిస్ లుముంబా ఇద్దరు అనుచరులతో సహా నిర్బంధం నుంచి నిన్న అర్ధరాత్రివేళ తప్పించుకొని పోయినట్టు కటాంగా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కావలాదారుల వద్ద నుంచి రెండు రైఫిళ్లను తీసుకొని వారికివెందిన ఒక కారులో వెళ్ళిపోయినట్టు తెలుస్తున్నది.

ఈ వలాయన వార్త తెలిసిన వెంటనే కటాంగా ప్రభుత్వం లుముంబాను అన్వేషించడానికి భారీఎత్తున ఏర్పాట్లను చేసింది. విమానాలనుంచి భూభాగాలపై గాలించడానికి పూనుకున్నది. లుముంబాను, ఆయన అనుచరులను అరెస్టుచేసిన వారికి నగదు బహుమతులను ఇవ్వగలనని కూడా కటాంగా ప్రభుత్వం ప్రకటించినది. పోర్చుగీసు అంగోలాకు 60 మైళ్ళ దూరంలో ఉన్న ఒక వ్యవసాయ క్షేత్రంలో లుముంబా ప్రభృతులను కటాంగా ప్రభుత్వం నిర్బంధించిన విషయం పాఠకులకు విదితమే. లుముంబా బృందం తీసుకొనిపోయిన కారులో సుమారు 60మైళ్ళ ప్రయాణానికి సరిపడే పెట్రోలు ఉన్నదట.

పరిశీలకుల భావన

లుముంబా పరారీ అయ్యినట్లు కటాంగా ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల సమితి అధికారులు సందేహాలను వెల్లడిస్తున్నారు. నిన్ననేలుముంబామరణించినట్టువచ్చిన వార్తల దృష్ట్యా లుముంబా మరణాన్ని కప్పిపుచ్చడానికి షోంబే ప్రభుత్వం అల్లినట్టు వీరు భావిస్తున్నారు. లుముంబాను నిర్బంధించిన స్థలంలో తీవ్రమైన కావలా ఉన్నందువల్ల ఆ కావలాను తప్పించుకుని పారిపోవడం కష్టతరమని వీరు భావిస్తున్నారు.

లుముంబాను విడుదల చెయ్యడానికి సమితి సముఖ్యాన్ని ప్రకటించినట్టు వార్త రాగానే గత అదివారం నాడు అధ్యక్షుడు కసవుబు ఉన్నత బెల్జియంఅధికారులతోరహస్య చర్చలు జరిపారని వీరు సూచిస్తున్నారు. లుముంబాను అంతమొందించాలన్న నిర్ణయం యీ సమావేశంలో జరిగినా జరిగి ఉండ వచ్చని కూడా తెలుస్తున్నది.

లుముంబా పరారీ అయ్యినట్లు కటాంగా ప్రభుత్వం ప్రకటించిన వెంటనే సమితి సైన్యం ఆ ప్రదేశాన్ని ఆక్రమించి, లుముంబా మరణాన్ని కప్పిపుచ్చడానికే షోంబే ప్రభుత్వం అల్లినట్టు వీరు భావిస్తున్నారు. లుముంబాను నిర్బంధించిన స్థలంలో తీవ్రమైన కావలా ఉన్నందువల్ల ఆ కావలాను తప్పించుకుని పారిపోవడం కష్టతరమని వీరు భావిస్తున్నారు.

లుముంబాను విడుదల చెయ్యడానికి సమితి సముఖ్యాన్ని ప్రకటించినట్టు వార్త రాగానే గత అదివారం నాడు అధ్యక్షుడు కసవుబు ఉన్నత బెల్జియంఅధికారులతోరహస్య చర్చలు జరిపారని వీరు సూచిస్తున్నారు. లుముంబాను అంతమొందించాలన్న నిర్ణయం యీ సమావేశంలో జరిగినా జరిగి ఉండ వచ్చని కూడా తెలుస్తున్నది.

అంటురానివానికి అగ్రాసనం

వాషింగ్టన్, ఫిబ్రవరి 10

అమెరికా గృహనిర్మాణశాఖ అధిపతిగా రాబర్ట్ వీవర్ అనే ఒక నీగ్రో నియామకాన్ని సెనేటు నిన్న ఆమోదించింది. అమెరికా ప్రభుత్వంలో నీగ్రోజాతి వారు అధిష్ఠించిన అత్యున్నత పదవి యిదే

వీవర్ నియామకాన్ని కొందరు దాక్షిణాత్యులు ప్రతిఘటిస్తూ 1930, 1940 లలో అయనకు కమ్యూనిస్టు సంఘాలతో సంబంధం ఉందని ఆరోపించారు. కాని వీవర్ నిన్నంకోచంగా దేశభక్తుడేనని అధ్యక్షుడు కెన్నెడీ అన్నారు.

నెహ్రూ, మీనన్‌లతో భూటాన్‌రాజు చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

ప్రధానినెహ్రూతో భూటాన్ మహారాజు మూడవసారిగా, యీ వేళ 45 నిమిషాలు సంభాషించారు. అంతకు పూర్వం రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్‌తో రెండు గంటలసేపు చర్చించారు.

ధూమపానం తెచ్చే నేత్ర వ్యాధి

న్యూయార్క్, ఫిబ్రవరి 10

అతిగా ధూమ పానం చేసే దృష్టిమాంద్యం ఏర్పడుతుందనవస్తువారికి ముఖ్యంగా ఎఱ్ఱని, అపుపచ్చని వులను చూడగల శక్తితగ్గిపోతుందనిడాక్టర్ హెచ్ ఎస్ హెడ్జస్ 'వర్జినియామెడికల్ అనే మాసపత్రికలో వ్రాశారు.

కెన్నెడీకి కృష్చేవ్ ఆహ్వానం

లండన్, ఫిబ్రవరి 10

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీని రష్యా పర్యటనకు రావలసిందిగా సోవియట్ ప్రధాని కృష్చేవ్ ఆహ్వానించగలడని ఇక్కడి కమ్యూనిస్టు వర్గాలలో తలుస్తున్నారు

మార్చి 7తేది ప్రారంభమయ్యే ఐక్యరాజ్యసమితి సమావేశానికి వెళ్లినప్పుడు కెన్నెడీని కలుసుకొని, కృష్చేవ్ అయన్ను స్వయంగా ఆహ్వానించగలడని భావిస్తున్నారు.

తెలంగాణ అభివృద్ధిపై ప్రభుత్వ శ్వేత పత్రం

14వ తేది ఉపముఖ్యమంత్రిచే విడుదల

'ఆంధ్రభూమి' ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 10

తెలంగాణలో అమలుపరచిన అభివృద్ధిపథకాలను వివరించే శ్వేతపత్రాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కే వి రంగారెడ్డి ఈనెల 14 ఉదయం 11 గంటలకు విడుదల చేస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయి నేడు పత్రికా విలేకరులకు తెల్పారు.

రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి పథకాల అమలులో తెలంగాణా ప్రయోజనాలను చిన్న చూపు చూసిందని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ కే. అచ్యుతరెడ్డి ఆరోపణ గావించినవిషయం పాఠకులకు విదితమే.

తరువాతఉపముఖ్యమంత్రి కూడా శ్రీ అచ్యుతరెడ్డి ఆరోపణలతో కొంత సత్యం ఉన్నమాట వాస్తవమేనంటూ తెలంగాణాలో ఖర్చు చేయవలసిన దాదాపు రు 22 కోట్లు ఖర్చు కాలేదన్నారు.

ప్రభుత్వం ప్రస్తుతం ఈ శ్వేతపత్రంలో యదార్థ పరిస్థితిని సమీక్షించి అనుమానాలు తీర్చడానికి ప్రయత్నిస్తుంది.

ఉపముఖ్యమంత్రి అచ్యుతరెడ్డి ప్రకటనను సమర్థించినప్పుడే ఇలాంటి శ్వేతపత్రాన్ని ప్రచురించబోతున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్థికశాఖ మాజీ కార్యదర్శిపై ఆరోపణ కేంద్ర అధికారి విచారణజరిగే సూచన

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, ఫిబ్రవరి 10

పూర్వ హైదరాబాదు ప్రభుత్వ మేలివాటాల అమ్మకం లో కొన్ని అక్రమాలు జరిగాయని ఆర్థికశాఖ మాజీకార్యదర్శి శ్రీ సి. దామోదర రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై డిపార్టుమెంటల్ విచారణజరపటానికి కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారిని ఒకర్ని పంపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి రు. 7 లక్షల నష్టం వాటిల్లినసంగతీ, ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ఏర్పడగానే రాష్ట్రప్రభుత్వం కనుగొన్న సంగతీ పాఠకులకు తెలిసిందే. యీ విషయం శాసనసభగతసమావేశంలో ఆర్థికమంత్రి ఒక ప్రకటనకూడా చేశారు.

మొదట ఈ వ్యవహారాన్ని రాష్ట్ర పోలీసుశాఖ దర్యాప్తుచేసి, కేంద్ర నేర పరిశోధనా శాఖకు అప్పగించింది

ఈమధ్యే శ్రీ దామోదర రెడ్డిని ప్రభుత్వం తాత్కాలికంగా ఉద్యోగంలోనుండి తొలగించింది.

అయితే డిపార్టుమెంటల్ విచారణ అనేది శ్రీ దామోదరరెడ్డి 'సంజాయిషీ' సమర్పించినతరువాతే జరుగుతుందనీ, సంజాయిషీ వచ్చినతర్వాత గూడా విచారణజరపాలనే ప్రభుత్వం నిశ్చయిస్తే, అట్టి విచారణ కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి అధ్వర్యాన జరిపించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ దామోదరరెడ్డికంటే సీనియరు అధికారులు రాష్ట్రంలో చాలాతక్కువమంది ఉన్నారు. కనుక రాష్ట్ర అధికారులకు ఈ బాధ్యతను అప్పగించరాదని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

శ్రీ దామోదరరెడ్డి ప్రస్తుతం అనుపత్రిలో చికిత్సపొందుతున్నారు.

పరిపాలనా సంస్కరణలు

ఉపసంఘం నివేదికపై 28వ తేది మంత్రివర్గం చర్చ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10

పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికపై మంత్రివర్గం ఉపసంఘం సమర్పించిన నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 28 వతేదీ సమావేశంలో పరిశీలిస్తుంది

మంత్రివర్గం ఉపసంఘంలో ఉపముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి అరిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్లానింగ్ మంత్రి శ్రీ పి రంగారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వఖ్యులన్న విషయం పాఠకులకు విదితమే వివిధశాఖల డైరెక్టర్ల కార్యాలయాలను సచివాలయాలతో విలీనం చేయాలన్న సంస్కరణల సంఘం సిఫార్సునుకూడా మంత్రివర్గం యీ సమావేశంలో చర్చిస్తుంది

రిజర్వుబ్యాంకు కొత్తసౌకర్యాలు ఆంధ్రప్రదేశ్‌కు వర్తించవు

రైతులకు అప్పులిచ్చే నిబంధనల సడలింపుకు ముఖ్య సవరణ

బొంబాయి, ఫిబ్రవరి 10

రైతులకు నూనెగింజల కుదువపై అధికశాతం అప్పులివ్వవచ్చునని బ్యాంకులకు అనుమతియిస్తూ రిజర్వుబ్యాంకు ఇటీవల ప్రకటించింది. ఈవిధి నిషేధాలసడలింపు ఆంధ్రప్రదేశ్‌కు వర్తించదని రిజర్వుబ్యాంకు నిన్న మరొకప్రకటన చేసింది. ఆంధ్రలో వేరుశనగ మొదలగు నూనెగింజల ధరలు స్థిరంగావున్నాయిగనుక ఈసవరణ అవసరమైనదని ఈ ప్రకటన వివరిస్తున్నది. అయితే పూర్వపు నిబంధనలమేరకు ఆంధ్ర రైతులకు కూడా అప్పులివ్వవచ్చునని రిజర్వుబ్యాంకు సూచించింది.

మధ్యప్రదేశ్‌లో ఇంకా చెదురుగా అల్లర్లు

సాగర్‌లో కత్తిపోట్ల ఫలితంగా ఇద్దరి మృతి మొత్తంమీద పరిస్థితి సంతృప్తికరంగా ఉందని ప్రభుత్వ ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 10

గత 3 రోజులుగా అల్లర్లకు గురైన మధ్యప్రదేశ్ నగరాలలో పరిస్థితి మొత్తంమీద సంతృప్తికరంగా ఉన్నదని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు వేసిన ఒక ప్రకటనలో వివరించినది.

సాగర్ నగరంలో మాత్రం అల్లర్లు నేడు కూడా జరిగాయనీ వీటి ఫలితంగా ఇద్దరు మరణించారనీ ఈ ప్రకటనలో ప్రభుత్వం వివరించినది. నిన్నటి ఇద్దరి మరణంతో మొత్తం మృతులసంఖ్య ఐదు వరకు పెరిగింది. జబల్పూర్ మొదలైన కల్లోలానికి గురైన ప్రాంతాలలో నేటి సాయంత్రంనుంచి రేపు ఉదయం వరకు కర్ఫ్యూ విధించబడింది. యీ కల్లోలాల సందర్భంలో మొత్తం 28 మంది మరణించారు.

[మిగతా 8వ కాలములో]

ప్రయివేటురంగంలో చవకధర గడియారాలు

ఫ్రాన్సుసహాయంతో బొంబాయివద్ద కర్మాగారం ఏర్పాటుకు అనుమతి

బొంబాయి, ఫిబ్రవరి 10

ప్రయివేటురంగంలో చవకధర గడియారాల నిర్మాణానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

ఫ్రెంచివారి సహాయంతో నెలకొల్పనున్న యీ కర్మాగారంలో యీ సంవత్సరాంతానికి ఉత్పత్తి ప్రారంభ మౌతుందనీ, ఐదేళ్ళ పిమ్మట, యీ కర్మాగారంలో ఏటా 310 వేలు చవకధర గడియారాలు ఉత్పత్తికాగలవు. ఇంకా ఉత్పత్తి పెంచడానికి వీలుగానే కర్మాగార నిర్మాణం జరుగుతుంది.

ఈ కర్మాగారంలో ఫ్రెంచివారి సగంవాటా నగదు రూపంలో గాక యంత్రపరికరాలు, కర్మాగార నిర్మాణాదిరూపంలోవుంటుంది. బొంబాయిలోని ఫోనిక్స్ వాచ్‌కంపెనీవారికిన్ని ఒక ఫ్రెంచి వ్యాపారసంస్థకు యీ కర్మాగారం విషయమై ఒప్పందం కుదిరింది. బొంబాయి దగ్గరి గోరేగాంలో ఈకర్మాగారం నెలకొల్పుతారు. ఈ కర్మాగారానికి ప్రాథమికవ్యయం 50 లక్షల రూపాయలు కర్మాగారం నెలకొన్న తర్వాత గడియారాల తయారీలో సాంకేతిక శిక్షణకూడా యిస్తారు. గడియారాలలో వేసే వజ్రాలుగూడా యీకర్మాగారంలోనే తయారు చేయడానికి ఏర్పాట్లున్నాయి గడియారాలకు సంబంధించిన అన్ని విడిభాగాలూ గూడ యీ కర్మాగారంలోనే తయారౌతాయి.

రష్యా అధ్యక్షుని విమానంపై ఫ్రెంచి విమానం కాల్పులు

సోవియట్ ప్రభుత్వ తీవ్ర అధిక్షేపణ

లండన్, ఫిబ్రవరి 10

సోవియట్ అధ్యక్షుడు శ్రీ లియునిడ్ బ్రెజ్నేవ్‌ను కొనిపోతున్న విమానంపై ఫ్రెంచి జెట్ విమానం నిన్న రెండుసార్లు కాల్పులు, చేసింది. ఈ విమానంలో రష్యా అధ్యక్షుడు గినియా ప్రభుత్వ ఆహ్వానంపై నాలుగురోజులు పర్యటించేందుకు గినియాకు అధికారిత్యా ప్రయాణం చేస్తున్నాడు. అల్జీయర్స్‌కు 80 మైళ్ళ దూరంలో మధ్యదరాపై యీ సంఘటన జరిగింది.

ఈ సంఘటనపై రష్యా, ఫ్రెంచి ప్రభుత్వానికి తన తీవ్ర అధిక్షేపణను తెలియ చేసింది.

అల్జీరియర్స్‌కు ఉత్తరంగా ఫ్రెంచి జెట్ విమానం రష్యా విమానాన్ని అడ్డగించి హెచ్చరిక కాల్పులు చేసినమాట వాస్తవమేనని అల్జీయర్స్‌లోని ఫ్రెంచి ప్రభుత్వ వివరణ కర్త ధృవపరిచారు.

అయితే, సోవియట్ విమానం అంతర్జాతీయ విమాన యాన పథకం లేకుండా ఫ్రెంచి భూభాగంలోకి వచ్చిందన్నారు.

బ్రెజ్నేవ్‌తో పాటు విదేశాంగ మంత్రి శ్రీ జాకోబ్ మాలిక్, సాంస్కృతిక వ్యవహారాల ఉపమంత్రి శ్రీ అలెగ్జాండర్ కు జ్నెట్సొవ్, ఉపమంత్రి శ్రీ ఇవాన్ సెమిచాస్టనవ్ కూడా ఉన్నారు.

రష్యా తన అసమ్మతి ప్రకటనలో యీ విమానం పోయే మార్గాన్ని ముందుగానే ఫ్రెంచిఅధికారులకు తెలియచేశామనీ, యీ సంఘటన యీ విమానం మొరాకోకు పోతున్నప్పుడు అంతర్జాతీయ జలాలపై జరిగిందనీ అన్నారు. ఈ చర్య అంతర్జాతీయ దోపిడీవంటి దన్నారు. ఫ్రెంచి అధికారులకు రష్యా విమానం యెక్కడికి పోతున్నదీ ముందుగా తెలిసిఉండి కూడా యీ విధంగా కాల్పులు చేసినందుకు వారు తీవ్ర అధిక్షేపణను తెలియచేశారు.

విచారణకు ప్రాన్సు నిర్ణయం

ఫ్రెంచి అధికార ప్రకటనవునాది లేనిదనీ, వాస్తవానికి అత్యంత దూరంగా ఉన్నదనీ రష్యా పైలట్ అన్నట్లు రష్యా రాయబార కార్యాలయ్య చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దుస్సంఘటనపై త్వరలోనే విచారణ జరపబోతున్నట్లు ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించగానే ఈ అభియోగవునరభియోగాలు ప్రారంభమైనాయి రష్యా అసమ్మతి పత్రం పారిస్‌లో పరిశీలనలో ఉన్నది.

ఈ సంఘటనపై ఫ్రెంచి సైనికాధికారులు జరిపిన విచారణ పల్ల రష్యా అధ్యక్షుడు ఆసీనుడైన ఈ విమానం ముందుగా ప్రకటించిన మార్గాన్ని అధిగమించి దక్షిణ దిశగా పయనించిందని, ఇంకా అనేక అక్రమాలు జరిగాయనీ, తెలిసినట్లు అల్జీయర్సులోని ఫ్రెంచి సమాచార కార్యాలయం వారు జారీచేసిన అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

రష్యా ప్రభుత్వం ఈ విమాన ప్రయాణం గురించి ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియజేసినప్పుడు ఇందులో ప్రయాణించే వారి హూదానుతెలియబరచలేదని ఆ అధికార ప్రకటనలో ఈ వేళ మళ్లా పేర్కొన్నారు.

మొరాకో నిరసన

రాబాట్, ఫిబ్రవరి 10

ఫ్రెంచి జెట్ విమానాలు రష్యా విమానంపై కాల్పులు సాగించిన సంఘటనపై మొరాకోతన ఆశ్చర్యాన్ని వెల్లడించింది. మొరాకో సమాచార శాఖా మంత్రి మహ్మద్ అలాకి యీ సంఘటనపై వ్యాఖ్యానిస్తూ 1956 లో అల్జీరియా తిరుగుబాటు నాయకుడు బెన్‌బెల్లా విమానాన్ని అడ్డగించినట్లే యీ సంఘటన కూడా అల్జీరియా యుద్ధానికి సంబంధించినదే నని. ఈ యుద్ధం ప్రపంచ యుద్ధంగా పరిణమించ కుండా నివారించాలంటే, దానిని విలైనంత త్వరితంగా అంతమొందించాలనీ అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, ఫిబ్రవరి 10

ప్రారంభ ధర	32 30
ముగింపు ధర	32.38

దేశమంతటా జనాభా లెక్కల సేకరణ

ఢిల్లీలో ప్రధాని, రాష్ట్రపతి వివరాల నమోదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం నియమించిన 10 లక్షలమంది గణకులు నేటి ఉదయ జనాభా లెక్కల సేకరణ ప్రారంభించారు.

అభివృద్ధి ప్రణాళికలకు అత్యవసరమైన ఆర్థిక, సాంఘిక భోగట్టా ఈ లెక్కల సందర్భంలో సేకరించబడుతుంది. ఈ లెక్కల సేకరణ యీ నెలాఖరు వరకు సాగుతుంది. మార్చి 15 తేదీనుంచి 5వ తేదీవరకు యీ గణకులు యీ నెల రోజులలో సంభవించిన జనన మరణాల వివరాలను సేకరిస్తారు. ఈ లెక్కల సేకరణ సుమారు 8 కోట్ల కుటుంబాలకు వర్తించగలదని తెలుస్తున్నది. కుటుంబం ప్రాతిపదికపై ఆర్థిక వివరాల సేకరణకు యీ సేకరణలో ప్రథమ గణ్యత ఇవ్వడం జరుగుతుంది. దేశంలోని శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు మొదలైనవారికి సంబంధించిన వివరాలను కూడా వారు స్వయంగా అందజేసిన భోగట్టా ప్రాతిపదికగా సేకరిస్తారు.

రాజధాని ఢిల్లీలోమొదటలెక్కించబడినవారిలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ పంతులు ఉన్నారు. వీరికి సంబంధించిన వివరాలను ఢిల్లీ ప్రాంతం జనాభాలెక్కల సూపరింటెండెంటు శ్రీ బలదేవరాజ్ న్యాయంగా నమోదుచేసుకున్నారు. ఈ సమయంలో జనాభాలెక్కల ప్రధాన కమిషనర్ ఎ. కె. మైత్రా కూడా హాజరైనారు.

ప్రధాని నెహ్రూ తన మాతృభాష 'హిందీ - ఉర్దూ' అని వెల్లడించారు. రాష్ట్రపతి తన మాతృభాష హిందీ (భోజపురి) అని తెలిపారు. తాను యమ్. ఏ. బారెట్లా పరీక్షలలో ఉత్తీర్ణుడనైనానని తనవృత్తి భారతప్రధాని పదవిఅనీ ఆయన అన్నారు. ప్రకృతి శాస్త్రంలో తనకు ట్రైపాస్ పట్టం ఉన్నదని ప్రధాని చెప్పటం మరచినందున ఆయనకు ప్రత్యేకకార్డును అధికారులు ఇవ్వలేదు. కాని ఈ కార్డును ఆయనకు పంపడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

నూతన సచివాలయ భవన నమూనాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10

బేగంపేటలో నిర్మించబోయే నూతన సచివాలయ భవనాల పథకాలు, నమూనాలను ప్రధాన టౌన్‌ప్లానర్ శ్రీ ఫియాజుద్దీన్ తయారు చేస్తున్నారు. నూపరిటెండింగ్ ఇంజనీరు శ్రీ వీరనాథరాయ్, సహాయ పడుతున్నారు. ప్రభుత్వశిల్పి శ్రీ హష్మత్ రజాలు ఆయనకు వారొక నమూనాను ఇదివరకే సమర్పించారు. కానీ ప్రభుత్వందాన్ని ఆమోదించలేదు. మరోనమూనాను ఇప్పుడు తయారు చేస్తున్నారు.

ప్రస్తుతానికి నాలుగంతస్తుల భవనం నిర్మిస్తారు. అయితే అవసరమైతే ఐదోఅంతస్తు నిర్మించుకునే అవకాశం కూడా ఉంటుంది. భవన నిర్మాణపు తొలిదశ పూర్తి కావడానికి దాదాపు కోటిరూపాయలు ఖర్చవుతాయి.

నరగంలో ఈ రోజు

హైదరాబాద్, ఫిబ్రవరి 10

ఉస్మానియా విశ్వకళాశాల పరిషత్తు సైన్సు కళాశాల ఉర్దూ విద్యార్థి సంఘం వార్షికోత్సవం ఫిబ్రవరి 11 న పగలు 12–30 గం. లకు రసాయన శాస్త్ర భవనాలలో జరుగుతుంది సమాచార పౌర సంబంధ శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ అధ్యక్షత వహించి, బహుమతి ప్రదానం చేస్తారు.

మధ్యప్రదేశ్ అల్లరులు

[5వ కాలము తరువాయి]

ముఖ్యమంత్రి శ్రీ కట్టూ నేడు యీ అల్లర్లపై వ్యాఖ్యానిస్తూ శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని అన్నారు. ఆకాశవాణి భోపాల్ కేంద్రం నుంచి అయన ఒక ప్రసంగంచేస్తూ శాంతి, భద్రతల పరిరక్షణలో పోలీసులతో సహకరించవలసినదని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సంఘటనలు రాష్ట్రానికే కాక మొత్తం దేశానికంతకు తలవంపులు తెస్తున్నాయని అయన వివరించారు. యీ సంఘటనలను అధున నిరసించి వివిధ ప్రాంతాలలో ప్రజలు శాంతి సభలుగా ఏర్పడి విద్రోహుల ఆటకట్టించాలని అయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు పుకార్లను విశ్వసించక, నిగ్రహాన్ని ప్రదర్శించాలని అయన విజ్ఞప్తి చేశారు. ప్రదర్శనలో ఇరుకుకొన వలదని కూడా అయన విద్యార్థులను హెచ్చరించారు.

కౌలుదార్ చట్టం సంయుక్త పరిశీలక సంఘం వారి ఫిబ్రవరి 14వ సాయంకాలం 3 గం లకు విధాన పరిషత్తు భవనంలో సమావేశమౌతారు.

శ్రీ రాయ్ ప్రభుత్వంపై అవిశ్వాస ప్రతిపాదన ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 10

బెరుబారీ ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు బదిలీ చేసినందుకు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలేకపోయినందుకు పశ్చిమబెంగాలు ప్రభుత్వంపై శాసనసభ ప్రతిపక్ష సభ్యులు తెచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానాలు రెండూ విగిపోయాయి.

పంచాంగం
11 ఫిబ్రవరి 1961
శనివారము

శ్రీ శార్వరి సం॥ మాఘ బహుళ ఏకాదశి రాత్రి 3 28 వరకు జ్యేష్ఠ ఉదయం 8 16 వరకు ఉ వరి మూల తెల్లవారుజామున 6-18 వరకు వర్జ్యం పగలు 3-30 ముపలు 5-3 వరకు.

వ్యాపారస్తులకు:- చేతి బంగారాలు తేజి ప్రత్తి నూలు తేజ నూనె దినుసులు నిలకడ కొబ్బరి మిర్చి పసుపు, మంది ఛింతపండు బెల్లం తేజి ధాన్యాలు అపరాలు మార్పులుండవు.

రైతులకు:- వ్యవసాయ పనులకు మంచిది చెట్లు కలుపులు తీయుటకు, పశువులు కొనుటకు, కవుళ్లను గురించిన ఆలోచనలకు అనుకూలము.

మంచి చెడ్డలు :- పుణ్య కార్యాలకు, వేదాంత విచారణలకు, ప్రయాణాలకు, అధికార్లతో సంప్రదింపులకు, స్త్రీల సహాయము పొందుటకు లలిత కళలకు మంచిది డబ్బు నష్టం కలుగవచ్చు, బంధు మిత్రులతో విరోధం కలుగు అవకాశాలున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 2 8 9

ఆంధ్రభూమి
శనివారం, ఫిబ్రవరి 11, 1961

హిమాలయ పర్వతప్రాంత రక్షణ

చైనా భారతదేశ సంబంధాలు సంతృప్తికరంగా వున్నంతకాలం బర్మా, నేపాల్, సిక్కిం, భూటాన్‌ల క్షేమాలు ఎలా వున్నా ఆందోళన చెందవలసిన అవసరం లేకుండెను. కాశ్మీరు విషయంలోనూ, సరిహద్దుల విషయంలోనూ పాకిస్తాన్‌తో వివాదాలున్నప్పటికీ నాగా ప్రాంతంలో అరాచకం ప్రబలంగా వున్నప్పటికీనీ, భారతదేశం సరిహద్దుల రక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసిన అవసరం లేకుండెను. చైనా టిబెట్‌ను ఆక్రమించినప్పట్నుంచీ భారత ప్రభుత్వం సరిహద్దుల విషయమై శ్రద్ధ వహించవలసి వచ్చెను. చైనా, టిబెట్ ఆక్రమణతో తృప్తిచెందక, భారతదేశంపైదురాక్రమణను ప్రారంభించింది. భారత సరిహద్దులను అతిక్రమించి, భారత భూభాగాన్ని ఆక్రమించింది. చైనా చర్యవల్ల భారత సరిహద్దుల సమస్య స్వభావం పూర్తిగా మారిపోయింది. ఇరుగు పొరుగు దేశాలతో ఇంతవరకూ వున్న సంబంధాల విషయంకూడా పునర్విచారణ చేసుకొనవలసిన అవసరం ఏర్పడింది.

భారతదేశానికి ఇంతవరకూ బర్మా, నేపాల్ ప్రభుత్వాలతో స్నేహసంబంధాలుంటున్నవి. సిక్కిం, భూటాన్‌లు భారతదేశానికి చాలా సన్నిహితంగా వుంటున్నవి. ఈ నాలుగు దేశాలను భారతదేశానికి దూరం చేయాలని చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది నేపాల్‌ను, బర్మాతోను విడిగా సరిహద్దు ఒప్పందాలను కుదుర్చుకుని, అదేవిధంగా భారత సరిహద్దులతో నిమిత్తం లేకుండా, పాకిస్తాన్, సిక్కిం, భూటాన్‌లతో సరిహద్దు నిర్ణయాలు చేసుకోవాలని చైనా తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నాలు ఫలిస్తున్న సూచనలు కన్పిస్తున్నవి. సిక్కిం, భూటాన్‌లు లోగడ భారతదేశంతో చేసుకున్నట్టువంటి ఒప్పందాలను పునః పరిశీలించాలని కోరడం ఈ అనుమానాలకు కారణమైనది.

సిక్కిం భూటాన్ మహారాజులు ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నారు. వీరుభయులూ భారత రాజధానిలో పండిట్ నెహ్రూ ప్రభృతులను కలిసి ఈ విషయాలను చర్చించారు. సిక్కిం, భూటాన్‌ల స్వాతంత్ర్య ప్రతిపత్తికి భంగం కలిగే ప్రతిపాదనలను వేటినీ భారతదేశం సూచించదు సిక్కిం, భూటాన్‌లను భారతదేశంలో కలుపుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. సిక్కిం, భూటాన్‌లు సర్వతంత్ర, స్వతంత్ర రాజ్యాలుగా వ్యవహరింపకలిగితే, భారతదేశం సంతోషిస్తుంది అయితే ఈ రెండు రాజ్యాలూ స్వతంత్ర ప్రతిపత్తిని సంరక్షించుకొనగల స్థితిలో లేవు. సిక్కిం, భూటాన్‌లు స్వతంత్రంగా వ్యవహరించితే టిబెట్‌ను ఆక్రమించినట్లే ఈ రెండు దేశాలను చైనా ఆక్రమించివేయగలదు. సిక్కిం, భూటాన్ మహారాజులు భారతీయ నాయకులతో జరిపే సంప్రతింపులలో ఈ విషయాలన్నింటినీ విచారించవలసి వుంటుంది. భారత ప్రధాన మంత్రి స్వయంగా హిమాలయ పర్వతప్రాంత రాజ్యాల అధిపతులను సమావేశపరచి, ఆ సమావేశానికి బర్మా ప్రధాన మంత్రినికూడా ఆహ్వానించి చైనా దురాక్రమణ ప్రమాదాన్ని చర్చించడం వాంఛనీయం. సిక్కిం, భూటాన్ మహారాజుల ఢిల్లీ సమాలోచనలు ఈ పరిణామాలకు దారి తీయగలవని ఆశిస్తున్నాము.

వ్రాత ప్రతుల భద్రతకై భాషాశాస్త్ర సంఘం సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

దేశంలో లభించే వ్రాతప్రతులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా ఒక సంస్థను నెలకొల్పవలసిందిగా భారతీయ భాషా శాస్త్ర సంఘం భారత ప్రభుత్వానికి సూచించింది.

ప్రఖ్యాత చరిత్రకారులు ఆచార్య కె. ఎ. నీలకంఠశాస్త్రి ఈ సంఘానికి నాయకులు.

ఈ సంఘ సభ్యులు గత వారం మదరాసులో సమావేశమయ్యారు.

వ్రాత ప్రతుల కేంద్రాలను నెలకొల్పాలనీ, కొనుగోలు సంఘం సేకరించిన వ్రాత ప్రతులను ఈ కేంద్రాలలో భద్రం చేయాలనీ ఈ కేంద్రాలకు సమీపంలో ఉన్న గ్రంథాలయాల్లోని వ్రాత ప్రతులను శిథిలం కాకుండా వీరు తగు జాగ్రతలు తీసుకోవాలని కూడా భారతీయ భాషా శాస్త్ర సంఘం సూచించింది.

కేంద్ర ప్రభుత్వం ఈ సూచనలను పరిశీలిస్తోంది

జనాభా సేకరణ

కార్పొరేషన్ అదనపు కమిషనర్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 10

హైదరాబాదు, కార్పొరేషన్ అదనపు కమిషనరు, సికిందరాబాదు జనాభా సేకరణ అధికారి ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు

"పదవ జనాభా సేకరణ శుక్రవారంతో ప్రారంభమై ఈ నెల 28 వరకు జరుగుతుంది మరియు మార్చి 1 వ తేది నుండి 5 వ తేదీ వరకు తనిఖీ జరుగుతుంది

ఈ సందర్భంలో జనాభా సేకరణ దారులు ప్రతియింటికి వచ్చి జనాభాకు సంబంధించిన విషయాలను సేకరిస్తారు.

సేకరించిన విషయాలు అతి రహస్యంగా ఉంచబడుతాయి పురపాలక పన్నులు ఎక్కువ వేసేందుకు గాని. న్యాయస్థానంలో సాక్ష్యానికి తనిఖీ విషయాలకుగాని ఈ విషయాలు ఉపయోగించరు.

సికందరాబాదులో 260 జనాభా సేకరణ దారులు 51 అపదూయిషిదార్లు పనిచేస్తారు.

బ్రిటన్‌లో సహకారోద్యమం :

క్రమపద్ధతిలో వ్యవసాయదారులకు సహాయం చేసే సహకార సంఘాలు

శ్రీ మార్గరెట్ డిగ్బీ

దోపిడీ భయం వల్ల కానీ, దారిద్ర్యం కారణంగా కానీ బ్రిటన్‌లో రైతులు సహకారోద్యమాన్ని అభిమానించడంలేదు. ఆధునిక యంత్రాలతో, మంచి ఎరువులతో, మేలిరకం విత్తనాలతో గిట్టుబాటుగా ఉండేట్టు వ్యవసాయం చేయడానికే రైతులు సహకార సంఘాలలో చేరారని వివరించుతోంది ఈ వ్యాసం.

ప్రపంచం మొత్తం మీద వ్యవసాయ రంగంలో కనిపించేటంత ఎక్కువగా మరే రంగంలోనూ సహకారోద్యమం ప్రాముఖ్యం కనిపించదు. రైతులకు అప్పులు ఇచ్చి, వారి డబ్బు నిలవచేసే బ్యాంకులూ, మార్కెటింగ్ సహకార సంఘాలూ, వ్యవసాయానర వస్తువులను సప్లయి చేసే సహకార సంఘాలవంటివి అందరికీ తెలిసినదనే జాతీయార్థికాభ్యున్నతి ప్రణాళికలలో పీటికి అధిక ప్రాముఖ్యమివ్వడం కూడా జరుగుతూంటుంది

యునైటెడ్ కింగ్డమ్‌లో సభ్యుల సంఖ్య విషయంలో నైతేనేమి చేసే మొత్తం వాణిజ్యం విషయంలో నైతేనేమి వ్యవసాయ సహకార సంఘాలకంటే వాడకంచార్ల సహకారసంఘాలే పెద్దవి దేశంలోని మొత్తం రైతులలో కనీసం మూడింట రెండు వంతులైనా సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్నారు ఈ ఇరవై సంవత్సరాలలో వ్యవసాయదార్ల సహకార సంఘాల వాణిజ్యంకూడా క్రమంగా పెరుగుతోంది

మొత్తంమీద బ్రిటిష్ వ్యవసాయదార్ల స్థితి చక్కగానేఉన్నది పండించే పంటలు కొనేందుకు మార్కెట్ సిద్ధంగా ఉంటుంది ధరలను నిలబెట్టే కట్టుబాట్లు ప్రభుత్వంచేసింది కొన్ని పెద్ద వ్యవసాయక్షేత్రాల యజమానులు శ్రామికులచేత పని చేయించుకుంటారు ఇంకా కొంతమందిరైతులు యంత్రాలతో కుటుంబంలోని వారి సహాయంతో వ్యవసాయ పనులన్నీ చేసుకుంటారు. చిన్నచిన్న భూమి ఖండాలు చాలాఉన్నయ్ అయితే కుటుంబమంతటినీ ఇతర సహాయం లేకుండా పోషించలేని క్షేత్రాలు చాలాతక్కువ. రెండు ప్రధాన కార్యకలాపాలు" – పైన వివరించిన పరిస్థితులను బట్టి దారిద్ర్యం కారణంగా గానీ, దోపిడీబాధ కారణంగా గానీ సహకారోద్యమాన్ని బ్రిటిష్ వ్యవసాయదార్లు అభిమానించడం లేదని విశదమవుతుంది చాలా చిన్నరైతులైనా అవసరమైతే, ప్రయత్నించితే సత్వర సహాయంలభించే ఏర్పాట్లున్నయ్

సాంకేతికంగా వ్యవసాయం చాలా సంశ్లిష్టంగా తయారవుతోంది భూమి ఉండి పని చేసేందుకు మనుషులున్నంత మాత్రాన వ్యవసాయం గిట్టుబాటుగా ఉంటుందనుకోడం పొరపాటు ఖరీదయిన ఎరువులు వెయ్యాలి. ప్రత్యేకంగా తయారు చేసిన విత్తనాలు చల్లాలి ప్రయోజనకరమయిన యంత్రాలను వినియోగించాలి నూర్పిళ్ళు కాగానే పంటరయితుల చేతులలోంచి ఇతరుకు పోతుంది. రైతుకు వచ్చే ఆదాయం ఈవిధంగా పరిమితమయ్యేఅవకాశం ఉన్నది

అట్లాకాకుండా, పంట ఒకటిరెండు చేతులకంటె ఎక్కువగా మార నవసరం లేకుండా, ధరలో అధికభాగం రైతుకే లభించేట్టు చేసే కృషిలో కొంతవిజయాన్ని సాధించినవి బ్రిటన్‌లోని వ్యవసాయ సహకార సంఘాలు వ్యవసాయ పనులకు అవసరమయ్యే సరంజామాను సప్లయ్ చేయడం చేతులకంటె ఎక్కువగా మార నవసరం లేకుండా, ధరలో అధికభాగం రైతుకే లభించేట్టు చేసే కృషిలో కొంతవిజయాన్ని సాధించినవి బ్రిటన్‌లోని వ్యవసాయ సహకార సంఘాలు వ్యవసాయ పనులకు అవసరమయ్యే సరంజామాను సప్లయ్ చేయడం మార్కెటింగు కొన్ని సంఘాల నిర్వహణలో ఉంటుంది బహుళాకార సాధక సహకారసంఘాలుగా ఇప్పుడు మారిన సహకార సంఘాలు కూడా మొదట ఏకైకాశయంతో ప్రారంభమైనవే మెల్లిమెల్లిగా ఇతర శాఖలను కూడా చేర్చారు సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఆయా శాఖలను వినియోగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు సభ్యులకు

ఇప్పుడు ఈ సంఘాలు చేసేపని వాణిజ్య మొక్కటే కాదు వ్యవసాయ యంత్రాలను విక్రయించే మంచి సహకార సంఘాలన్నీ విడిభాగాలను కూడా నిలవచేసి రిమ్మునుతున్నయ్ మరమ్మతులను చేయించుతున్నయ్ చేలోపని చేస్తూండగా ఏదో ఒక యంత్రం పాడైపోతే దానిని బాగుచేసే వారిని రేడియో ద్వారా పిలిపించి పొలానికి పంపించే సౌకర్యం ఒక వ్యవసాయ సహకార సంఘానికి ఉన్నది

చేలకు నీళ్ళు పెట్టే యంత్రాల నిర్మాణం, కృత్రిమ సంపర్క కేంద్రాలూ, యంత్రాల ఉమ్మడి వాడకం, వ్యవసాయ భవనాల నిర్మాణం యీ సంఘాలు ఇచ్చే సౌకర్యాలలో కొన్ని

మార్కెటింగ్ సహకార సంఘాలు అమ్మి పెట్టేవి– ధాన్యం, గుడ్లు ఉన్ని, పశువులు, వండ్లు కూరగాయలు, పాల వ్యవహారానికి నేషనల్ మార్కెటింగ్ బోర్డు న్నది ఉన్ని. గుడ్ల మార్కెటింగ్ బోర్డులు కూడా ఉన్నాయి. సహకార సంఘాల సమన్వయం :- ఇంగ్లండ్ స్కాట్లండ్ వేల్స్. ఉత్తర ఇర్లండ్‌లలోని వ్యవసాయ సహకార సంఘాలకు కేంద్ర సంఘాలున్నయి ఈ నాలుగు కేంద్ర సంఘాలనూ సమాఖ్యగా కలిపారు సంఘాల సమస్యలను ప్రభుత్వానికి నివేదించుతుంది సమాఖ్య, నివేదికలను ప్రచురించుతుంది. వ్యవసాయ సహకార సంఘాల సీనియర్ ఉద్యోగులకు శిక్షణ ఏర్పాటు చేస్తూంటుంది

డార్జిలింగ్, జల్పాయిగురలతో ప్రత్యేక కొండప్రాంతం

పశ్చిమ బెంగాలులోని జల్పాయ్‌గుర, డార్జిలింగ్‌లలోని కొన్నిభాగాలను కూడా చేర్చి ప్రత్యేక కొండ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలనే ఆందోళన చాలాకాలంనుంచీ సాగుతున్నది ఇప్పుడిప్పుడే యీ ఉద్యమము తీవ్రరూపం దాలుస్తున్నట్లు తోస్తుంది యీ ప్రాంతంలోని ప్రధాన రాజకీయపక్షమైన 'గూర్ఖా సంఘం' యీ విషయమై ఆందోళన సాగించటానికి నిశ్చయించింది. యీ కోర్కె నిజంగా కొత్త దేమీకాదు. 1907 లో మొదటిసారిగా యీ కోర్కెపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించారు.

1917 లో ఇండియా కార్యదర్శిగా వున్న లార్డ్‌మాంటేగ్ వద్దకు ఒక రాయబార వర్గం వెళ్ళి, డార్జిలింగ్ జిల్లాను, జల్పాయిగురీలోని కొన్ని ప్రాంతాలను కలపి భారత ప్రభుత్వం ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచే ఏర్పాటుచేయాలని నివేదించారు.

అలాచేయటానికి వీలు లేకపోతే దానికి ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు. అస్సాంలోని కొన్ని ప్రాంతాలనుకలిపి ఒకపెద్ద ఈశాన్య సరిహద్దు రాష్ట్రాన్ని ఏర్పాటు చేయమని కోరారు.

సైమన్ సంఘం భారతదేశానికి వచ్చినప్పుడుకూడా యీ కోర్కెను పునరుద్ఘాటించారు ఐరోపా మిషనరీలలో పనిచేసే వారు యీ కోర్కెను సమర్థించి బలపరచారు 1934 ఆగస్టు 6న "కొండ ప్రజల సంఘం" వారు సర్ శామ్యూల్ హోవార్‌కు తమ కోర్కెను తెలియచేశారు ఈ సంఘంలో భూటియాలు, లెప్చాలు జాతులవారు ఉన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత యీ కోర్కెను తీవ్రతరం చేశారు. ముఖ్యంగా, గాడ్‌ఫ్రే తీర్పులో డార్జిలింగ్, జల్పాయిగురీలను పశ్చిమ బెంగాలులో చేర్చకపోవటాన యీ కోర్కెను తీవ్రతరం చేశారు.

డార్జిలింగ్ ప్రాంతానికి బ్రిటిష్‌వారి రోజులలో, భారత జాతీయోద్యమంతో అంతగా సంబంధం లేదు అందువల్ల స్థానిక రాజకీయాలు ఒక ప్రత్యేకతను సంతరించి ఉన్నాయి. ప్రత్యేక సర్వత స్వాంతం ఏర్పాటులని ఆందోళన చేసిన రాజకీయ పక్షాలన్నిటినీ ఇక్కడ బలపరచారు.

నాలుగు కారణాలు

ఈ కోర్కెకు సామాన్యంగా వారు నాలుగు కారణాలు చెబుతున్నారు. మొదటిది, బ్రిటిష్ వారి రోజులకు ముందు యీ ప్రాంతం చారిత్రకంగా పరిశీలిస్తే–బెంగాలులో భాగం కాదు. రెండవది, భౌగోళికంగా ఇది బెంగాలుకు సంబంధం కాకుండా దూరంగా ఉన్నది మూడవది,యిక్కటి ప్రజలు మంగోలీ జాతుల వారికి సమీపంగా ఉండటంవల్ల, బెంగాలీ ప్రజలతో, శారీరక ధర్మ సూత్రాల రీత్యా చూసినా, విభేదం కనిపిస్తుంది. భాషా రీత్యాచూస్తే, వారికిదేశంలోని హిందీ మాట్లాడే ప్రాంతాలతో సంబంధం ఉన్నదేకాని బెంగాలీ మాట్లాడేవారితో సంబంధంలేనట్లు కనిపిస్తుంది.

ఈ వాదనలన్నీ ప్రజలకు నచ్చేవి వీటిమీద ఆధారపడి గూర్ఖా సంఘం యీ వినాదాన్ని లేవదీసి ప్రత్యేక రాష్ట్రంకోసం కృషి చేస్తున్నది. యీ సంఘం 1948 లో ఏర్పడింది. నాటినుంచీ ఇది డార్జిలింగ్‌లో పెద్ద రాజకీయ శక్తిగా రూపొందింది. యీ 12 ఏండ్లలోను యీ సంఘం అనేక ఉద్యమాలు లేవదీసింది. పశ్చిమబెంగాలు నుంచి చీలిపోయి ప్రత్యేక రాష్ట్రంగానైనా ఏర్పడాలి, లేక కేంద్రపాలిత ప్రాంతంగానైనా ఉండాలి అని వీరి ఆందోళన.

బీహారులో కలపాలి

ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి గూర్ఖా సంఘం కోరే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాదని వీరు గ్రహించిన తరువాత, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉండాలని కోరారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘంవారి ఎదుట యీ కోర్కెను వెల్లడించారు. వారు ఒకప్పుడు డార్జిలింగ్‌ను బీహారుతో కలపడానికి కూడా సంసిద్ధతను వెల్లడించారు.

కాంగ్రెస్ మద్దతు

ఈ విషయమై ఇప్పటికే ఆందోళన తీవ్ర రూపం దాల్చింది పశ్చిమ బెంగాలులో మాత్రం వాడుండదలచుకోలేదు వీరి ఉద్యమాన్ని ఆపగల శక్తిలేదు. కాంగ్రెస్ కూడా, వీరికి ఏదో ఒకరకపు ప్రత్యేకతను ఇచ్చి, స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించాలన్నారు. ఈ జాతిపరమైన ప్రత్యేక లక్షణాల దృష్ట్యా, విద్య సమస్యల దృష్ట్యా కాంగ్రెస్ కూడా యీ నిర్ణయానికి రావలసి వచ్చింది డార్జిలింగ్ పరిపాలనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలిచ్చేందుకు, ఒక సలహా మండలిని కూడా ఏర్పాటు చేశారు.

1957 లో ప్రధాన మంత్రికి సమర్పించిన నివేదికలో అన్ని రాజకీయ పక్షాలు-కాంగ్రెస్‌తోసహా - డార్జిలింగ్ ప్రాంతానికి రాజ్యాంగంలోని 244వ సూత్రాన్ని వర్తింపచేయాలని సూచించారు. (స్వతంత్ర జిల్లా మండలుల నెలకొల్పడానికి సంబంధించి యీ సూత్రం) యీ నివేదికలో నేపాలీ భాషను ప్రాంతీయభాషగా గుర్తించాలనీ, యీ ప్రాంతంలోని ప్రభుత్వోద్యోగాలలో కొండజాతులవారికి 75 శాతం ఇవ్వాలని పేర్కొన్నారు

ఈ కోర్కెలపట్ల పశ్చిమ బెంగాలు ప్రభుత్వం విముఖత కనబరచింది అయినా, స్థానిక కాంగ్రెస్ వాదులు ఒత్తిడి అధికంకావటంవల్ల, వీరు డార్జిలింగు విచారణ సంఘాన్నొకదానిని 3 ఏండ్ల క్రితం నెలకొల్పక తప్పలేదు. యీ సంఘానికి హోం మంత్రి శ్రీ కె పి. ముఖర్జీ అధ్యక్షులు.

అనవసర జాప్యం

యీ సంఘ సభ్యులు ఒక సంవత్సరం పాటు యీ ప్రాంతాలలో పర్యటించి, అనేక సిఫారసులు చేశారు కొండ ప్రజల కోర్కెలను వీరు ఆమోదించారు యీ సంఘ సిఫారసులను కనుక రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి ఉన్నట్లయితే గొడవలు లేకుండా పోయేవి కాని యీ సిఫారసులను, అమలుచేయడంలో అనవసర జాప్యం జరుగుతుండటం వలన పరిస్థితులు విషమిస్తున్నాయి.

నేపాలీ భాషను గుర్తింపు తేవడానికీ, ఉద్యోగులలో రిజర్వేషన్లను సూచించిన సమయంలో, అనేకమంది ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం యీ సమస్యపట్ల అవలంబించిన వైఖరిపై తమ అసంతృప్తిని వెల్లడించారు. ఇలా వెల్లడించిన వారిలో విచారణ సంఘ సభ్యులలో ఒకరు కూడా ఉన్నారు. రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు జోక్యం కల్పించకపోతే, గూర్ఖాసంఘంవారి కోర్కెను అనేకమంది కాంగ్రెస్ వాదులు బలపరచటమే కాకుండా, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే కష్టమవుతుంది.

సైకిలురిక్షాల సంఖ్య తగ్గించకూడదు

ప్రభుత్వానికి బందరు సైకిలురిక్షా యజమానుల సంఘ అభ్యర్థన

మచిలీపట్నం, ఫిబ్రవరి 10

రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలలో వున్న సైకిలురిక్షాలను పది శాతం వరకు తగ్గించే ఏర్పాటు ఆలోచనలో నున్నదని జారీచేసిన పుత్తర్వును పునస్కరించుకొని, బందరు సైకిలురిక్షా యజమానుల సంఘంవారు సంఘ అధ్యక్షులు శ్రీ గజ్జల వీరరామస్వామి వారి అధ్యక్షతను సమావేశమై సైకిలురిక్షాల సంఖ్య తగ్గించరాదని పట్టణ స్థాయిలనుబట్టి రిక్షాలను పెంచి మధ్య తరగతి రిక్షా యజమానుల కూలీలకు ఉపాధిని కల్పించాలనీ ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు విశాఖపట్నంలో తగ్గించిన నలభైనాల్గు రిక్షాలకు తిరిగి లైసెన్సులు యిచ్చించాలనీ కూడా కోరారు.

యజమానుల, కూలీల సాధక బాధకాలను వివరిస్తూ, వారిరువురి మధ్య సామరస్యం పెంపొందాలని ప్రబోధిస్తూ శ్రీ రాఘవస్వామిగారు, ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వరరావు గార్లు ప్రసంగించారు తరువాత సంఘ నియమావళిని ఆమోదించారు

సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ మహమ్మద్ అబుల్లాబాషా గారు వందన సమర్పణ చేశారు.

బందరులో అగ్నిప్రమాదం నిరోధక వారం

మచిలీపట్నం ఫిబ్రవరి 10

కృష్ణాజిల్లా కలెక్టరు డా॥ రామ్‌కె చేపాగారి అధ్యక్షతను, అగ్నిప్రమాద నిరోధకవారం సందర్భంలో ఇటీవల స్థానిక అగ్నిమాపక దళ కార్యాలయం ఆవరణలో బహిరంగ సభ జరిగింది శాసనసభ్యులు డా॥ రాళ్ళపల్లి అచ్యుత రామయ్య, శ్రీ కె పి మల్లికార్జునుడు శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగార్లు అగ్నిప్రమాదములు వాటి నిరోధకచర్యలు, ప్రజలలో అగ్నిమాపక చర్యల అవశ్యకతను గూర్చి ప్రచారము చేయుటను కూర్చి ప్రసంగించారు.

జిల్లా అగ్ని మాపక దళ అధికారి శ్రీ టి. హెచ్ రంగారావుగారు సభికులకు స్వాగతము చెప్పారు.

తరువాత అగ్నిమాపక దళం వారు ప్రదర్శనలు, విన్యాసాలు చేశారు. శ్రీ మహమ్మద్ యిబ్రహీం గారు వందన సమర్పణ చేశారు.

శతవార్షికోత్సవం జరుపుకున్న పాఠశాల

యానాంలో నూతన భవనానికి ప్రారంభోత్సవం

యానాం ఫిబ్రవరి 10

యానాంలో బాలుర ఉన్నత పాఠశాల నూతన భవనానికి యీ నెల 7 వ తేదీ పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి శ్రీ పి ఇ భరతన్ ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో యానాంలో ఒక ప్రత్యేక సభ ఏర్పాటు చేశారు ఈ పాఠశాలను 1860 లో స్థాపించారు ఈ నూతన భవనాల ప్రారంభోత్సవంతో యీ పాఠశాల శతవార్షికోత్సవం జరిగినట్లయింది

ఈ పాఠశాలలో ఫ్రెంచి విద్యా విధానం అమలులో ఉన్నది ఆంధ్ర యస్ యస్ యల్ సి కి విద్యార్థులకు శిక్షణ ఇవ్వటం కూడా కొద్ది సంవత్సరాల నుంచీ ఆరంభించారు. ఈ నూతన భవనాన్ని ఆరున్నరఎకరాలస్థలంలో రు 92 వేల ఖర్చుతో నిర్మించారు

ఈ సందర్భంలో శ్రీ భరతన్ పసుంగిస్తూ భారత ప్రభుత్వం 1954నుంచీ కల్పించిన సదుపాయాలను వివరించారు బాలికావిద్యార్థులనుంచీ వసూలు చేసిన జీతాలను తిరిగి ఇచ్చివేస్తామనీ, ప్రభుత్వం అమలుచేసిన ఉచిత నిర్బంధ విద్యను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని ఉద్బోధించారు

యానాం మేయరు శ్రీ కేమిబెట్ ప్రసాదరావు అయన సతీమణి శ్రీమతి సావిత్రమ్మల పేరను అయన ప్రసంశించారు

హెడ్‌మాస్టర్ శ్రీ యం. నజీర్ హుస్సేన్ పాఠశాల నివేదికను చదివారు 1960 లో యస్ యస్ యల్. సి. కి రెండవ దళం విద్యార్థులు హాజరయినారనీ, 86 శాతం ఉత్తీర్ణులయినారనీ ఆ నివేదికలో పేర్కొన్నారు.

శ్రీయుతులు యస్ రామలింగ. ఎ డేవిడ్, మందరరాజన్, ప్రసాద్ రావు కూడా ప్రసంగించారు.

తలి దండ్రుల సంఘ అధ్యక్షుడు శ్రీ బసవనుబ్బరాయుడు ఒక నివేదికను సమర్పించారు.

నాటి సాయంకాలం వినోదకార్యక్రమం జరిగింది. మేయరు, అయన సతీమణి బహుమతి ప్రదానం చేశారు.

పులిని చంపినవారికి బహుమతి

హైదరాబాదు, ఫిబ్రవరి 9

వరంగల్ జిల్లా బుర్తారం పహాడ్, పెద్దుగడ్డ, శివాపూర్ గ్రామాల పరిసరప్రాంతాలలో ఒక పులి సంచరిస్తున్నది. ఇప్పటి వరకు ముగ్గురిని చంపినట్లు, మరొకరిని గాయపరచినట్లు తెలియ వచ్చింది. ఈ పులిని సంహరించిన వారికి రు. 25ల బహుమతి ఇస్తామని అటవీ శాఖ ప్రధానాధికారి ప్రకటించారు చంపిన పులి చర్మాన్ని చూపించాలని అ తరువాత చర్మాన్ని వారు తీసుకపోవచ్చును.

మంత్రి వర్గాన్ని రద్దుచేయాలి

ఎన్నికలవరకు రాష్ట్రపతిపాలనకొనసాగాలని ప్రజా పార్టీ తీర్మానం

కాకినాడ, ఫిబ్రవరి 10

కాంగ్రెస్ మంత్రులలో రెండువర్గాలు ఏర్పడటం, కాంగ్రెసు శాసన సభా పక్షంలో రెండువర్గాలుగా చీలటం, ప్రభుత్వ దైనందిన కార్యకలాపాలు కుంటుపడటం దృష్ట్యా, ప్రస్తుత ప్రభుత్వాన్ని రద్దుచేసి, ఎన్నికలవరకు రాష్ట్రపతి పాలనను ఏర్పాటుచేయాలని ప్రజాపార్టీ వార్షికమహాసభలో తీర్మానించారు.

.కే శే బత్తిన రామకృష్ణారెడ్డి వాడ్రేవు గోపాలకృష్ణ, దామరాజు, వెంకటరావు, అస్లాంఖాన్ శ్రీ పాద కృష్ణమూర్తి శాస్త్రిగారి మరణాల పట్ల సానుభూతిని ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నాటికీ పెరిగిపోతున్న అవినీతి, లంచగొండితనం, అధికార పోరాటాలను ప్రస్తావించి, రాబోయే ఎన్నికలలో ప్రజలంతా ప్రజాపార్టీని బలపరచాలని కోరుతూ నురోతీర్మానం చేశారు.

మంత్రివర్గం రద్దు

కాంగ్రెస్ మంత్రులలో రెండు వర్గాలు ఏర్పడటం గత 8 నెలల నుంచీ శాసన సభలోని కాంగ్రెసు పక్షం రెండు వర్గాలుగా చీలటం, దీనివల్ల పరిపాలనా సౌష్టవం దెబ్బతిని జైనిక పతనం కలగటం, యీ రెండు వర్గాలమధ్య రాజీ కుదిరే అశ కన్పించకపోవటం - యీ కారణాల వల్ల ప్రస్తుత ప్రభుత్వాన్ని రద్దుచేసి, ఎన్నికలవరకు రాష్ట్రపతి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మరో తీర్మానం చేశారు.

నదీజలాల సమస్య

కృష్ణా గోదావరీ జలాల సమస్యపై అధ్యయనం అవలంబించిన వైఖరిని సమర్థిస్తూ, ఇదివరలో జరిగిన వప్పందంలో ఏలాంటి మార్పు రాకూడదని తీర్మానించారు.

ఆక్రమిత ప్రాంతాలు

కాశ్మీరు, హిమాలయా ప్రాంతాలలో విదేశీయులు ఆక్రమించిన ప్రాంతాలను భారత ప్రభుత్వం ఇంతవరకు తిరిగి స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నించనందుకు భారత ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, వెంటనే వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించాలని ప్రధానిని కోరుతూ తీర్మానించారు.

గోవాను కూడా భారతదేశంలో విలీనం చేసేందుకు నెహ్రూ ప్రభుత్వము ప్రయత్నించాలని కూడా తీర్మానించారు.

పంచాయితీలు

పంచాయితీ ప్రాంతాలలో ఉన్న బంజరు భూములు, పోరంబోకులు, చెరువు గర్భాలు, చేపలు పట్టే అధికారాలు మొదలైనవాటిపై పంచాయితీలకు అధికారమిచ్చేట్టుగా శాసనాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ సందర్భంలో చేయవలసిన సవరణలను విచారించి ప్రభుత్వంతో చర్చించేందుకు యీ క్రిందివారిలో ఒకసంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు నండూరి సీతాపతి, డాక్టర్ మంత కృపారావు, తురగా పురుషోత్తం ముద్దూరి కామేశ్వరరావు, వై వెంకన్నదొర, అయ్యగారి సుబ్బారావు

ఈ సంఘానికి శ్రీ అయ్యగారి సుబ్బారావు కన్వీనరుగా ఉంటారు. యీ సంఘ నివేదిక ఒకనెలలో తయారుకావాలి.

పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు ఉపసంఘాలకు దామాషా ప్రాతినిధ్యం పైనా, సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటింగు పద్ధతిపైనా ఎన్నికలు జరిగేట్లుగా శాసనాన్ని సవరించాలని మరోతీర్మానం చేశారు. ఇలా జరిగితే అల్పసంఖ్యాకవర్గాలకు అన్యాయం జరగదన్నారు.

ఆర్థికసమస్యలను పరిష్కరించేందుకు, కిశే ప్రకాశం పంతులు మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన వినియోగదార్ల సహకారసంఘాలు, ఉత్పత్తిదార్ల సహకారసంఘాల

చిలకలూరిపేట వద్ద ముఖ్యమైనపంటకాల్వ

:(o):

ప్రత్యేకానికి వృద్ధ కర్షకునిచే ప్రారంభోత్సవం

నర్సారావుపేట, ఫిబ్రవరి 9

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు చెందిన 2 వ నెంబరు, నరికళ్లు ఆఫీ. ములో నున్న 10 వ నెంబరు బ్రాంచులోని చిలకలూరిపేట ముఖ్యమైన పంటకాల్వ ప్రత్యేకానికి, ఇక్కడికి 5 మైళ్ళ దూరంలో వున్న దెచవరం గ్రామంవద్ద, 70 ఏండ్ల వయసుగల శ్రీ సోమేపల్లి గురవయ్య అను కర్షకుడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి ప్రాజెక్టు ఇంజనీర్లు శ్రీ యుతులు కె. వి. నరసింహారావు, డి వెంకటరత్నం, వి నరసింగరావుగార్లు, ఇంకా అనేక అధికార, అనధికార ప్రముఖులు, పరిసర గ్రామాల ప్రజలు హాజరైనారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద ప్రప్రథమంగా ప్రత్యక్షమవుతున్న యీ పంటకాల్వ 26 మైళ్ళ పొడవు, 33 అడుగుల వెడల్పు, 5 అడుగుల లోతుకలిగి సుమారు 373 శతమానపు టడుగుల నీరు ప్రవహిస్తూ, 33 770 ఎకరములకు పైగా నీటిని సరఫరా చేస్తుంది.

నరసరావుపేటకు మైలుదూరంలో చిలకలూరిపేట వైపుకుపోవు యీ కాలువనుండే, చిరకాలముగా నీటి కరువుతో బాధపడుచున్న నరసరావుపేటకు మంచినీటి సరఫరాయేర్పాటు చేయుటకు పథకాలు సిద్ధంగా ఉన్నాయి ఈ అవకాశం కొరకే ప్రజలు ఎంత నీటి ఎద్దడికి గురి అవుతున్నా, పురపాలక సంఘం వారు లోగడ తలపెట్టిన ఇతర నీటి పథకాల నన్నిటిని నిలిపివేశారు.

మద్రాసు పేరుమార్పు

:(o):

డాక్టర్ లోహియా మద్దతు

'ఆంధ్రభూమి ప్రతినిధి'

హైదరాబాదు, ఫిబ్రవరి 9

"మద్రాసు రాష్ట్రం పేరును మార్చడానికి జరుగుతున్న సత్యాగ్రహం గురించి వ్యాఖ్యానిస్తూ భారత సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా, యీ ఉద్యమ లక్ష్యం భారతీయమైన పేరుండాలా! విదేశీయమైన పేరుండాలా అన్న సమస్య కాదని. రెండు దేశీయమైన పేర్లలో ఏది ఉండాలనేది సమస్య అనీ పేర్కొన్నారు.

'మద్రాసు' విదేశీ నామం కాదని, ఆంగ్లేయులు అక్రమించుకున్న 'భుద్రాసు' దానికి 40 మైళ్ళ దూరాన తీసేశారు అక్రమించుకున్న 'భుద్రాసు' రెండూ దేశీయమైన పేర్లేనని యీవేళ ఒక పత్రికా ప్రకటనలో డాక్టర్ లోహియా స్పష్టం చేశారు.

అయితే దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలకు ప్రాంతీయ భాషా ప్రాతిపదికపైన నూతన నామధేయాలు ఏర్పడుతుండగా తమిళ ప్రజల రాష్ట్రానికి వారి రాజధాని పేరుండటం సబబు కాదని ఆయనఅన్నారు.

ఇందుకోసం సత్యాగ్రహం చేస్తున్న తమిళ అరసుకజగం రాజకీయాలకు అతీతంగా ఉన్న సాంస్కృతిక సంఘమనీ, 'ద్రవిడసాన్'అనే తమిళుల విచ్ఛిన్న కరనినాదాలను వ్యతిరేకించిన ఏకైక సంస్థ ఇదేననీ, ఆయన వివరించారు.

యీ మధ్య ఆంధ్రరాష్ట్రంలోని 13 వందల మంది సోషలిస్టులు జైలుకు వెళ్లారు ఏ కోరికలపై సత్యాగ్రహం చేసి వీరు జైలుకు వెళ్లారో వాటిలో మద్రాసు పేరును మార్చాలన్న కోరిక కూడా ఉంది మళ్లీ ఇంత శీఘ్రంగా తమ కార్యకర్తలను జైలుకు వెళ్లమని సలహా ఇవ్వడానికి తాను సిద్ధంగా లేననీ అయిన అరసుకజగం నాయకుడు శ్రీ గ్రామణి కోరినట్లయితే ఇదివరకు జైలుకు వెళ్లని సోషలిస్టు కార్యకర్తలు యీ ఉద్యమంలో పాల్గొన వచ్చునని శ్రీ లోహియా సూచించారు.

పూనాలో గవర్నర్ సదాశివ్ కార్యక్రమం

పూనా, ఫిబ్రవరి 9

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఈ నెల 13 వ తేదీన ఇక్కడకు వచ్చి 2 రోజులు గడుపుతారు ఇక్కడ ఉన్న కృషిమ అవయవ కేంద్రాన్ని జాతీయ రక్షణ అకాడమిని సందర్శిస్తారు.

మానెంకొండ జాతర

3 లక్షలమంది పాల్గొన్నారు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 9

జనవరి 31 వ ప్రారంభమై గత 8 తో సమాప్తమైన మానెంకొండ జాతరకు రథోత్సవాలలో 3 లక్షల గ్రామస్తులు పాల్గొన్నారు

శ్రీ వెంకటేశ్వర స్వామి యిక్కడి దేవాలయంలోని అధిష్ఠాన దేవత జిల్లా అధికారులు ప్రదర్శనలు, సినిమాలద్వారా పంచవర్ష ప్రణాళికా ప్రచారం కార్యక్రమాన్నేర్పాటుచేశారు.

పాఠశాలల తెలుగు కార్యక్రమాలు

వేళలు మార్చాలని ఆకాశవాణి విద్యావిషయక సలహా సంఘం సిఫార్సు

హైదరాబాదు, ఫిబ్రవరి 9

ఇంకా ఎక్కువ స్కూళ్లలోని బడి పిల్లలు తెలుగులో పాఠశాలా కార్యక్రమాలను వినడానికి వీలుగా యీ రేడియో కార్యక్రమాల వేళలను అవరాష్ట్రాల నుంచి మధ్యాహ్నానికి అంటే 11-40 గంటలనుండి 12-10కి మార్చాలని ఆకాశవాణి హైదరాబాదు, విజయవాడ కేంద్రాల విద్యావిషయక కార్యక్రమ సంయుక్త సంప్రదింపుల సంఘం సిఫార్సు చేసింది కొన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు యీ కార్యక్రమాలను విటపకండా ప్రస్తుతపు వేళలు అంత అనుకూలంగా లేవని యీ సంఘం భావించింది

స్టేషన్ డైరెక్టరు శ్రీ జి పి ఎన్ నాయర్ అధ్యక్షతన నేన్న ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో యీ సంఘం సమావేశం అయింది అయింది రేడియో పాఠశాలా కార్యక్రమాల పీఠయడు మామూలు బడిపిరియడ్లలో ఒకటిగా పరిగణించడం అవసరమని, పై మాస్టర్లకు తిరిగిగట్టిగా నచ్చ చెప్పాలని కూడా సంఘం సూచించింది యీ పాఠశాలా కార్యక్రమాలను శ్రద్ధగా వినే వారికి ఏదోవిధమైన పదిగణనకూడా లభించేటట్టు చూడాలని సూచించబడింది

ఇంగ్లీషు పాఠశాలా కార్యక్రమాలలో వారి ప్రాధాన్య శిక్షణ కార్యక్రమం గురించి సంప్రదింపుల సంఘం చర్చించి యీ కార్యక్రమాలు ఉన్నతప్రమాణానుగుణ్యంగా ఉండేట్టు చూడగలందులకై విశిష్ట నడుచ్చారకశాస్త్రంలో నిపుణుడై ధన్యక్తిని ఒకే ఒకన్ని లేదా కొద్దిమంది నిపుణుల్ని యీ కార్యక్రమ నిర్వహణకు నియమించాలని అభిప్రాయ బడింది రాజధానికి వెలుపలి ఊళ్లలోని విద్యార్థులనుకూడా యీ కార్యక్రమంలో పాల్గొనేట్టు ప్రోత్సహించాలని సూచించబడింది

హైదరాబాదు, ఫిబ్రవరి 9

సిక్కిం మహారాజు, ఈరాత్రి ఒక ప్రత్యేక రైలులో, నపరివారంగా ఒరిస్సాలోని ప్రముఖ యాత్రాస్థలం "పూరీ" కి బయలుదేరి వెళ్ళారు.

ప్రభుత్వ ఉత్సవాలలో మేయర్లకు ముఖ్యమంత్రి తర్వాత స్థానం

బొంబాయిలో జరిగిన పురపాలక సంఘ సభ్యుల మహాసభ సూచన

'ఆంధ్రభూమి ప్రతినిధి'

హైదరాబాదు, ఫిబ్రవరి 9

ప్రభుత్వం జరిపే ఉత్సవాలలోను, సభలు సమావేశాలలోను, ముఖ్యమంత్రుల తరువాత నగర మేయర్లకే గౌరవస్థానం లభించాలని, ఢిల్లీ నగరంలో ప్రధానమంత్రి తరువాత గౌరవస్థానం ఢిల్లీ మేయరుకు లభించాలని బొంబాయిలో జరిగిన పురపాలక సంఘ సభ్యుల మహాసభ వివిధ రాష్ట్రప్రభుత్వాలకు సూచించనున్నది.

మహాసభలో పాల్గొని నగరానికి తిరిగి వచ్చిన హైదరాబాదు నగర మేయరు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నేడిక్కడ వెల్లడించారు.

పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రసంగిస్తూ మేయర్, హైదరాబాద్ పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేరు. 10 28 లక్షల విరాళాన్ని పునర్నవీకరిస్తారని. పునర్నవీకరణ కోసం తాము చేసుకున్న అభ్యర్థన ముఖ్య మంత్రి వద్ద ఉన్నదని ఆయన దాన్ని పరిశీలించి త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటారని తాను శిస్తున్నానని అన్నారు.

దైనందిన పరిపాలనా వ్యవహారాలలో పురపాలక సంఘం సభ్యులు జోక్యం చేసుకోకుండా ఉండాలని, పరిపాలనా వ్యవహారాలు నిర్వాహకాధికారులకే వదలడం మంచిదని ఆయన సూచించారు. యీ విషయమై తమకు అనేక ఫిర్యాదులు అందాయనీ, సభ్యులను తాని విషయమై ఇదివరకే మందలించానని ఆయన అన్నారు.

ప్రణాళికా సంఘం మంచినీటి సరఫరా, కేటాయింపులను రద్దుపు చేసింది కనుక తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందనీ, దేశంలో మంచినీటి సరఫరా పథకాలకు తృతీయ ప్రణాళికలో రు. 15 కోట్లు వెచ్చిస్తారని ఆయన తెలిపారు.

పురపాలక సంఘాల అధికార క్షేత్రంలో గల యాత్రా స్థలాలను యాత్రికులకు చూపించడానికి, పురపాలక సంఘాలు యాత్రాదర్శనలను నియమించే యాత్రా కేంద్రాలను నిర్వహించే విషయంకూడా మహాసభ చర్చించిందని ఆయన తెలిపారు.

మురుగుకాల్వల పథకాలను గురించి ముచ్చటిస్తూ తృతీయ ప్రణాళికలో 10 లక్షలకన్న ఎక్కువ జనాభా ఉన్న నగరాలకు మొత్తం 15 కోట్లు ఈ పథకాలకు కేటాయించారని ఆయన అన్నారు.

పురపాలకసంఘాలు సినిమాథియేటర్లను, పెడ్డ్యూట్లు బ్యాంకులను నిర్వహించే విషయంకూడా మహాసభలో ప్రస్తావనకు వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం సంవత్సరానికి రు. 250 సంపాదిస్తున్న వారిపై వృత్తిపన్ను విధిస్తున్నారు ఈపరిమితిని సంవత్సరానికి రు. 1000గా పెంచాలని మహాసభలో ఒక సూచన వచ్చిందనీ, తాను స్వయంగా యీసూచనకు వ్యతిరేకిననీ మేయరు తెలిపారు హైదరాబాదులో దాదాపు 70 000ల మందికి వృత్తిపన్ను చెల్లించాల్సిందిగా నోటీసులు పంపినట్లు ఆయన అన్నారు.

పోలీసు సహాయంతో నిర్వహించవలసివచ్చే పురపాలకసంఘం కార్యకలాపాలతో సహకరించడానికి, "ట్రాఫిక్ పోలీసు", ఎన్ఫోర్స్‌మెంటు పోలీసు" దళాలవలెనే "పురపాలక పోలీసుదళాన్ని" నిర్మించి దాన్ని మేయరు అండలో ఉంచాలని మహాసభ భావించిందని మేయరుఅన్నారు.

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి వాటి అధ్యక్షులపై పరిపాలక అధిపత్యాన్ని మేయర్లకు దత్తం చేయాలని యీ మహాసభ కోరినట్లు శ్రీ దుసాజ్ తెలియ జేశారు.

అలాగే తమ విధులను సక్రమంగా నిర్వహించడానికి ప్రతిష్ఠను కాపాడుకోడానికి పురపాల సంఘం సభ్యులను కొన్ని ప్రత్యేక అధికారాలూ, సదుపాయాలూ కల్పించాలని కూడా యీ మహాసభ లర్థించిందని ఆయన తెలియ జేశారు.

నెల్లూరు, ఫిబ్రవరి 9

ఈ నెల 13, 14 తేదీలలో ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య. పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, సంఘమశాఖామంత్రి శ్రీమతి మానుమాబేగం యీ జిల్లాలో పర్యటింపనున్నారు.

చేనేత పరిశ్రమ పట్ల కాంగ్రెసు సవతితల్లి ప్రేమ

:(o):

చేనేత వారోత్సవాల సందర్భంలో మూడవ రోజు సభలో శ్రీ ఆవుల గోపాల కృష్ణమూర్తి ప్రసంగం

(స్వ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 9

"దాదాపు కొటి మంది జీవనోపాధికారణమై యుగయుగాలుగా ప్రధానమైన గృహపరిశ్రమలలో ఒకటిగా ఉంటున్న చేనేత పరిశ్రమ పట్ల ప్రభుత్వం వహిస్తున్నవైఖరి చాలా నిరాశా జనకంగా ఉన్నది ప్రజాప్రభుత్వ మనుకొంటున్న కాంగ్రెసు ప్రభుత్వాలే, నూటికి 40 మంది ప్రజలకు తరుణోపాయంగా ఉన్న ఈ చేనేత పరిశ్రమ పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తున్నది అంటే ఏమనుకోవాలో అరంగావటంలేదు ఇదేనా సోషలిస్టు సమాజం నిర్మాణం" అని శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి మూడవరోజు చేనేతవారోత్సవాల సభలో అధ్యక్షతవహిస్తూ, అన్నారు.

శ్రీ అక్కల కోటయ్య ప్రార్థన గావించి స్వాగతవచనాలు పలికారు వందలాది జనం సమావేశానికి విచ్చేశారు.

రాజాజీ కృషి

ఈ పరిశ్రమకు మొట్టమొదటి సారిగా ప్రభుత్వం రంగంలో గుర్తింపు అనేదాన్ని తీసికొనివచ్చినవారు శ్రీ సి రాజగోపాలాచారి అనీ అనంతరం మన ఆంధ్ర రాష్ట్రానికి ప్రథమంలో ముఖ్య మంత్రిగాయున్న స్వర్గీయ ఆంధ్ర కేసరి చేసినసేవ అపారమైనదనీ, ఏమయినప్పటికీ ఈ నాటికి గూడా చేయవలసినంత సాయం ప్రభుత్వం చేయటంలేదనీ శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అన్నారు చేనేత పరిశ్రమకు చీరెలు, ధోవతులు అయినా ప్రత్యేకంగా కేటాయించాలనీ ఆ మాత్రమయినా పరిశ్రమకు దోహదం గల్గించకపోతే కాంగ్రెసు ప్రభుత్వాల వలన,ప్రజా ప్రభుత్వాల వలన, కొటిమంది చేనేత కార్మికుల భవిష్యత్తు ఏంకావాలని శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రశ్నించారు.

డాక్టర్ అచ్చమాంబ ప్రసంగం

అనంతరం డాక్టరు అచ్చమాంబ గారు మాట్లాడుతూ మన్నికకు పేరొందిన ఈ చేనేత వస్త్రాలను స్త్రీలు అధికంగా పోషిస్తున్నారనీ ఏదయినప్పటికీ, ప్రభుత్వం ఈ పరిశ్రమపట్ల చూపుతున్న వైఖరి గర్హనీయమైనదనీ అన్నారు.

శ్రీ అక్కల కోటయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

ఉత్సవాల ప్రారంభం

దమొటిరోజున ఈ చేనేత వారోత్సవములను శ్రీకొండాలక్ష్మణ్ బాపూజీ ప్రారంభించారు. ప్రముఖ సినీ నటుడు శ్రీ కె జగ్గయ్య చేనేత వస్త్ర ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

రెండవ రోజు సభకు శ్రీ ఎస్ వి. ఎల్ నరసింహారావు అధ్యక్షతవహించారు. దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ప్రసంగిస్తూ, ఎన్ని అభిప్రాయ భేదాలున్నా, పరిశ్రమ మొత్తంగాబాగుపడటానికి కృషిచేయాలనీ, సమం మొత్తం అభివృద్ధిని చూడఖుండా వ్యక్తులు-ఏకొద్దిమందో బాగుపడాలని చూడరాదనీ, అన్నారు. సహకార సంఘాల్ని ఎందరు జేరారు అన్న విషయంగూర్చి గాక, ఎన్ని సంఘాలు అభివృద్ధి మార్గాన పయనిస్తున్నవి. ఇవి ఎంతవరకు చేనేత వారికి సహకారులుగానున్నవి అనే విషయం అలోచించాలని మంత్రి అన్నారు. నూలు, రంగు, రసాయన ద్రవ్యాలను సరసమైన ధరలకు అందించే విషయమై ప్రభుత్వ మాలోచిస్తున్నదనీ, విదేశాలనుండి వచ్చే రంగులమీద అధారపడిక, చవుకగా, ఇక్కడనే మంచిరంగులను తయారు చేసికొనే అంశాన్ని చేనేతపారిశ్రామికులు లాలించాలని మంత్రి అన్నారు. ఈ పరిశ్రమను పెంపొందింప చేయటానికి ప్రజలు ఎక్కువగా పూనుకోవాలని, అలాంటిది జరగటానికిగాను చేనేత కార్మికులు ఆకర్షణీయమైన విధంగా వస్త్రాలు తయారు చేయాలని అన్నారు. శ్రీ కల్లూరి చంద్రారావుగారు. శ్రీ వి. చక్రధర్‌గారు గూడా ఉపన్యసించారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

* * *

సర్వరాపుపేట

శ్రీ సాదుల్లాఖాన్‌చే పతాక ఆవిష్కరణ

నర్సరావుపేట,ఫిబ్రవరి 9

8 వ అఖిల భారత చేనేత సప్తాహ మహోత్సవం సందర్భంలో, గత అదివారం, తాలూకా ఆఫీసు ఆవరణలో, రెవిన్యూ డివిజనలు అధికారి శ్రీ యం. సాదుల్లాఖాన్ పతాక విష్కరణ చేశారు.

ఆకర్షణీయమైన పలురకముల చేనేత వస్త్రాలతో అలంకరించిన కకటాన్ని పట్టణ ముఖ్య వీధులలో ఊరేగించారు. పిల్లలకు మిఠాయిలు పంచారు.

సాయంకాలం బహిరంగసభ జరిగింది తహశీలుదారు శ్రీ పి వీరయ్య చౌదరి చేనేత పరిశ్రమపై ప్రసంగించారు

స్థానిక చేనేత వస్త్రాలయంలో పది నయాపైసల రిబేటుపై అమ్మకానికి ఆర్ డి ఒ. ప్రారంభోత్సవం చేశారు

(స్వ వి)

* * *

మహబూబాబాద్

డాక్టర్ ఆర్. యస్. మూర్తి అధ్యక్షతను సభ

మహబూబాబాద్, ఫిబ్రవరి 9

అఖిల భారత చేనేత సప్తాహం సందర్భంలో యీ నెల 5 వ తేదిన ఇక్కడి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టరు ఆర్ యస్ మూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది సహకార ఇన్స్పెక్టరు శ్రీ శర్మ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు తాలూకా సర్వోదయ నాయకుడు డాక్టర్ వి గోపాలరావు శ్రీయుతులు వందనం, వీరభద్రం, యస్ వి యస్. రావు సి హెచ్ పురుషోత్తం, బి అంబరీషం కోడుమూరి రంగయ్య మున్నగువారు చేనేత పరిశ్రమ ఉద్యమంపై ప్రసంగించారు.

ఈ పరిశ్రమకు ప్రభుత్వం చేస్తున్న సహాయానికి డాక్టర్ మూర్తి ప్రశంసిస్తూ ఇంకా ఎక్కువ సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తృతీయ ప్రణాళికలో యీ పరిశ్రమకు కేటాయించవలసిన మొత్తాన్ని అధికం చేయాలని తీర్మానించారు.

స్థానిక సహకార విక్రయశాల మేనేజర్లు శ్రీ శర్మ, శ్రీ వీరయ్య వందన సమర్పణ చేశారు

చేనేత వస్త్రాలతో అలంకరించిన శకటాన్ని పురవీధులలో ఊరేగించారు. (స్వ. వి)

సమితి అధ్యక్షుల సమావేశం

పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలపై అదిలాబాద్‌లో చర్చలు

అదిలాబాదు, ఫిబ్రవరి 9

అదిలాబాదు జిల్లాలోని పంచాయతీ సమితి అధ్యక్షులు, సమాజ వికాస కేంద్రాధికారులు, అభివృద్ధి శాఖాధికారులు, జిల్లా ప్రముఖ అధికారులు గతవారం స్థానిక కలెక్టరు కార్యాలయంలో సమావేశమయి పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణనుగూర్చి చర్చించారు.

డిప్యూటి డెవలెప్‌మెంటు కమిషనరు శ్రీ ఖురేషి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహించే అధికారులలో సహకారం అవసరమని శ్రీ ఖురేషి అన్నారు

జిల్లా ఉన్నతోద్యోగులు అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అభ్యర్థించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి వెనుకబడివున్న ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం విరివిగా ధనాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మరిపెడలో పడగండ్ల వాన

రు. 50 వేల ఆస్తి నష్టం

మహబూబాబాద్, ఫిబ్రవరి 9

మరిపెడ, గుండెవూడి, అబ్బయ్యపాలెం గ్రామాలలో మొన్న సాయంత్రం పడగండ్ల వాన వల్ల చాలా ఆస్తి నష్టపడినట్లు అబ్బయ్యపాలెం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. నరేందర్‌రెడ్డి తెలియజేస్తున్నారు. దాదాపు నారింజకాయంత పడగండ్లు పడ్డవనీ, యీ విధంగా ఒక అర గంట కురిసిందనీ, అన్నారు. మరిపెడలోనే సుమారు రు. 50 వేల విలువ గల ఆస్తి నష్టపడి ఉంటుంది. 200 చెట్లు పడిపోయాయి. పొగాకు, మిరప నారు చాలా నష్టపడింది.

రెండెద్దుల బండి ఒకటి గాలి విసురుకు దూరంగా పడిపోయింది. అప్పటికప్పుడే ఒక ఎద్దు మరణించింది.

ఆమరావతిలో శివరాత్రి ఉత్సవాలు

ప్రభుత్వం కట్టుదిట్టాలు

(స్వవిలేఖరి)

గుంటూరు ఫిబ్రవరి 9

12-2 61 నుంచి 15 2-61 వరకు మహాశివరాత్రి మహోత్సవాల దృష్ట్యా అమరావతికి రానున్న అశేష ప్రజానీకం శ్రేయస్సు దృష్ట్యా, కృష్ణానదిలో పడవప్రమాదాలు జరగకుండా గట్టిగా ఏర్పాట్లు చేయటానికి శ్రీ కె రంగనాథరావు, (అసిస్టెంటు కమీషనరు (హెడ్ ఆర్ అండ్ సి ఇ) అధ్యక్షతన జరిగిన అధికారుల సమావేశంలో తీర్మానించ బడినది

హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు, గుంటూరు, తహసీల్దారు, పి. డబ్ల్యు డి అసిస్టెంటు ఇంజనీరు, మంగళగిరి డెప్యూటి తాసిల్దారు, అమరావతి పంచాయితీ బోర్డు అధ్యక్షులు, విజయవాడ బోటు సూపరింటెండెంటు ప్రభృతులు సమావేశమై, ఆ మూడురోజులు ఎక్కువ పడవలు నడపటానికి, కృష్ణ లో అడ్డుగా కట్టలతో కట్టు కట్టడానికి, ఇంకను ఇతర చర్యలు తీసికొనడానికి తీర్మానించారు

అమరావతిలోని అమరేశ్వర స్వామిని దర్శించటానికి వేలాదిజనం శివరాత్రినాడు వస్తారు దేవాలయం ప్రక్కనే కృష్ణ ప్రవహిస్తున్నది చూడదగిన దృశ్యం. (స్వ.వి)

ఉస్మానియాలో బోధనాభాష: 'ఉర్దూ'ను ప్రవేశపెట్టాలి

:(o):

డాక్టర్ జోర్ ప్రసంగం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

ఉస్మానియా విశ్వకళాపరిషత్తులో ఉర్దూను బోధనా భాష చెయ్యాలని చాదర్ఘాటు కళాశాలమాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎమ్. జోర్ నేడు అభ్యర్థించారు.

ఈ వేళ సాయంకాలం చాదర్ఘాటు కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ జోర్ యీ విధంగా అన్నారు.

"విశ్వకళా పరిషత్తుల స్థాయిలో బోధనా భాషగా ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టే విధానం ప్రారంభం అయింది. అదే మంచి విధానం గుజరాతు, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాలు యీ విషయంలో ముందడుగు వేశాయి. మనరాష్ట్రం కూడా త్వరలోనే విశ్వకళాపరిషత్తులలో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా ప్రవేశపెట్టాలి. మన రాష్ట్రప్రభుత్వం ఉర్దూ భాషను రెండవ ప్రాంతీయ భాషగా గుర్తించింది. ఆంధ్ర వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తులు తెలుగు భాషా ప్రాంతాలలో ఉన్నాయి కనుక వాటి బోధనాభాష తెలుగే కావాలి. ఇకపోతే ఉర్దూను మిగిలిందిఉస్మానియా విశ్వకళాపరిషత్తు ఒక్కటే."

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బాఖర్ ఖరీఫి, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ అలీమూసారజా కూడా ప్రసంగించారు.

విద్యార్థి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అంజయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

గుంటూరు జిల్లా మెట్టప్రాంతాల్లో కరువు పరిస్థితి

==*==

శ్రీ గణపారామ స్వామిరెడ్డి విజ్ఞప్తి

గుంటూరు ఫిబ్రవరి 8

గుంటూరు జిల్లాలోని మెట్టప్రాంతాల కరువు పరిస్థితులను విచారించి ప్రభుత్వంవద్దనుండి తగిన సహకార సహాయాలను సత్వరం సమకూర్చుకొనేనిమిత్తం, త్వరలోనే సత్తెనపల్లిలో ఒక మహాసభ జరుగనున్నదనీ, మెట్టప్రాంతాలలోని పెదలందరు దానికి హాజరై తగిన నిర్ణయాలను తీసికొనవలసి వుందని శ్రీ గణపారామస్వామిరెడ్డి ఎం.ఎల్ ఏ విజ్ఞప్తి చేస్తున్నారు.

పులివెందుల సమితి మేలా

కడప, ఫిబ్రవరి 9

పులివెందుల పంచాయత్ సమితి ఆధ్వర్యాన జరిగిన మేలాకు సమితి అధ్యక్షులు శ్రీ డి నరసింహారెడ్డి యీ నెల ఐదున ప్రారంభోత్సవం చేశారు.

యీ సందర్భంలో ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయుటలో, జిల్లా అధికారులు సహకారాన్ని ఇవ్వనందుకు శ్రీ రెడ్డి అసంతృప్తిని ప్రకటించారు ముసుముందు ఇటి సంఘటనలు జరుగకుండా చూడవలసిందిగా ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రణాళిక కార్యక్రమాలు జయప్రదమయేందుకు ప్రజల సహకారం అవసరమని, అందుకు అధికారులు ప్రయత్నించాలని ఉత్సవాలకు అధ్యక్షత వహించిన ప్రచార శాఖాధికారి శ్రీ డి కృష్ణారావు అన్నారు.

సమాజ వికాస కేంద్రాధికారి శ్రీ డి లక్ష్మణరావు ప్రసంగిస్తూ, పంచాయతీ రాజ్య ప్రారంభానంతరం ఒక లక్ష రూపాయలను విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టామని, కాసానూరు రోడ్డు పనిని పూర్తిచేశామని నివేదించారు.

సాంఘిక విద్యా ప్రచారకులు శ్రీ జి శాంతమూర్తి వందన సమర్పణ చేశారు.

చలనచిత్ర ప్రదర్శనాన్ని కూడా ఏర్పాటు చేశారు.

జీవకారుణ్యం

వ్యాసరచనపోటీ

హైదరాబాదు, ఫిబ్రవరి 9

నుల్తాన్‌బజారు ఉన్నతపాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని అధ్యక్షతన జరిగిన ఒక సభలో జీవరక్షా ప్రచారమండలి గౌరవ కార్యదర్శి శ్రీ డి. డి. జాట్కర్ "జీవకారుణ్యం" విషయంపై ప్రసంగించారు.

హిందీలోగాని ఇంగ్లీషులోగాని "జీవకారుణ్యం" అన్న విషయంపై మంచి వ్యాసంవ్రాసిన విద్యార్థికి రు. 15/- ల బహుమతి ఇవ్వడానికి మండలి నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనుమతి చేయబడినవి

ఏళ్ళతరబడి వైద్యులు లేని వైద్యాలయాలు

భోపాల్, ఫిబ్రవరి 9

మధ్య ప్రదేశ్‌లోని నయాగాం ప్రభుత్వ వైద్యాలయంలో 9 ఏళ్ళనుండి వైద్యుడే లేడని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజ విద్యావతి నేడు శాసన సభలో చెప్పారు

గత సంవత్సరాంతానికి మొత్తం 35 వైద్యాలయాల్లో వైద్యులు లేరని ఆమె తెలియజేశారు

ఎయిరిండియా సంస్థ జెట్ విమానాలు

బొంబాయి - టోక్యో మార్గంలో ప్రయాణాలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

గతవారం ఎయిరిండియా ఇంటర్నేషనల్ సంస్థ బొంబాయి-టోక్యోల మధ్య జెట్ విమానాల సర్వీసు ప్రారంభం కావడంలో ఎయిరిండియా సంస్థకూడా జెట్ విమానం పోటీలో ప్రవేశించినదని చెప్పవచ్చును. వచ్చే కొలది సంవత్సరాలలో పోటీ తీవ్రంగా ఉండవచ్చునని, అయినప్పటికీ సాంకేతికంగా వాణిజ్య విషయికంగా గత కొలది సంవత్సరాలుగా ఎయిరిండియా సాధించిన అభివృద్ధి, ప్రావీణ్యతల దృష్ట్యా ఈ పోటీని సులభంగా ఎదుర్కొనడం సాధ్యమని ఈ సంస్థ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు

గతనెల 25వ తేదీన ఎయిరిండియాలో సంస్థ లండన్ టోకియోలమధ్య జెట్ సర్వీసును ప్రారంభించినది. మొదటి సారి ఈ సర్వీసులో వెళ్ళిన విమానంలో కొందరు పార్లమెంటుసభ్యులు వాణిజ్య, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, అమెరికాలోని కొందరు భాగాదార్లు టోక్యో వెళ్ళారు.

మామూలు ప్రయాణాలు ఈ సర్వీసులో నిన్న ప్రారంభమయ్యాయి పూర్తి వ్యయాణికులతో ఒక విమానం నిన్న సాయంత్రం ఇక్కడనుంచి బయలుదేరి నేటి మధ్యాహ్నం టోక్యో చేరినది. ఇప్పటివరకు ఈ సర్వీసులో టికెట్లు బాగా అమ్ముడు పోవడంవల్ల ఈ సర్వీసు జయప్రదం కాగలదని విశ్వసిస్తున్నట్లు ఎయిరిండియా సంస్థ టోక్యో సానిక మేనేజరు శ్రీ యస్ జి నాన్‌పోరియా అన్నారు. ఇప్పటివరకు ఎయిరిండియాకు 8 బోయింగ్ జెట్ విమానాలు ఉన్నాయి. వచ్చే ఏప్రిల్‌లో ఒక్కదానిని 1962 లోగా మరో 2 విమానాలను ఎయిరిండియా సర్వీసులో పెడుతుంది.

కార్మికుల కోసం 95,744 ఇళ్లు

గడచిన 8 సంవత్సరాలలో సాధించిన ప్రగతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

1952 సెప్టెంబరులో సహాయపు పారిశ్రామిక గృహ నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది లగాయతు 1960 సెప్టెంబరు 30 వరకు పారిశ్రామిక కార్మికులనిమిత్తం 95,744 ఇళ్లను నిర్మించడం పూర్తయింది ఈకాలంలో మంజూరు అయిన ఇళ్ళ సంఖ్య 132 512

ఇందులో 42,181 ఇళ్ళ నిర్మాణం ప్రథమ ప్రణాళికా కాలంలోను తక్కినవాటి నిర్మాణం ద్వితీయ ప్రణాళిక మొదటి నాలుగేళ్ళలోను పూర్తిఅయింది కట్టిన ఇళ్ళలో అధిక భాగం (79 833 ఇళ్ళు) ప్రభుత్వ రంగంలోనే నిర్మించడం జరిగింది ఇదేకాలంలో ప్రైవేటు యజమానుల చేత 14 405 ఇళ్ళు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా 1 426 ఇళ్ళ నిర్మాణం జరిగింది

1952 సెప్టెంబరు నుంచి 1960 మార్చి దాకా యీ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వాలకు ఇతర నిర్మాణ సంస్థలకు రు 29 48 కోటు కేంద్ర సహాయంగా మంజూరు చేశారు

1960-61 లో యీ పథకానికిగాను రు. 8 82 కోట్ల ధనసహాయాన్ని కేటాయించారు.

బీహార్‌లో జ్యూరీ పద్ధతి రద్దు

ప్రభుత్వ నిర్ణయం

పాట్నా, ఫిబ్రవరి 9

రాష్ట్రంలో జ్యూరీ పద్ధతిని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు బీహార్ న్యాయశాఖామంత్రి శ్రీ జగత్ నారాయణలాల్ నెలు అసెంబ్లీలో వెల్లడించారు. ఈ పద్ధతివల్ల న్యాయ విచారణలలో జాప్యం కలుగడమేకాక, కొన్ని సందర్భాలలో అక్రమాలు కూడా కలుగుతున్నాయని అయన వివరించారు. ఈ పద్ధతి అవసరం గురించి విచారించడానికి 1950 లోనే ప్రభుత్వం శ్రీ యస్ కె దాస్ (ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయమూర్తి) అధ్యక్షతను ఒక విచారణ సంఘాన్ని నియమించడం జరిగినదని కూడా అయన అన్నారు.

చక్కెరఫ్యాక్టరీ భూములకు కూడా గరిష్ఠ పరిమితులు

:(0):

మహారాష్ట్ర ప్రభుత్వ వైఖరికి ప్రతిపక్షాల సమర్థన

బొంబాయి ఫిబ్రవరి 9

కమతాల గరిష్ఠపరిమితులబిల్లులో నిబంధనలను చక్కెర ఫ్యాక్టరీ భూములకుకూడా వర్తింపచేయ్యాలన్న ప్రభుత్వ వైఖరిని అసెంబ్లీలో ప్రతిపక్షాలు నేడు బిల్లుపై జరిగిన చర్చలో బలపరచాయి ప్రభుత్వం సూచించిన గరిష్ఠపరిమితి చాలా ఎక్కువగా ఉన్నదనీ అందువల్ల యీ బిల్లు భూములులేనివారికి ఉపయోగకరంగా ఉండదని ప్రతిపక్షాల సభ్యులు విమర్శించారు. ఈ బిల్లు ఫలితంగా భూములులేనివారికి పంచడానికి నూటికి ఒక వంతు భూమైనా లభించదని వారు వివరించారు యీ బిల్లు ఫలితంగా మరాట్వాడా ప్రాంతంలో పునఃపంపకానికి 50 వేల ఎకరాలైనా లభించేపక్షంలో తాను తన సభ్యత్వానికి రాజీనామా చేయగలనని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి డి దేశపాండే సవాలుచేశారు

యీ బిల్లు మరాట్వాడా ప్రజలపై కుట్రవంటిదనీ, మరాట్వాడా హైద్రాబాద్‌లోనే ఉండి ఉన్నటయితే అచ్చట అమలులోఉన్న చట్టాలవల్ల ఎక్కువ ప్రయోజనం కలిగి ఉండేదనీ అయన అన్నారు ప్రతిపక్షాలకు చెందిన ఇతర సభ్యులుకూడా బిల్లులో సూచించిన గరిష్ఠపరిమితులు ఎక్కువగా ఉన్నాయనీ, దీనివల్ల పెద్ద ప్రయోజనాలు ఉండవనీ అన్నారు.

బ్రిటిష్ పత్రికల స్థితిగతుల పరిశీలన

రాయల్ కమిషన్ ఏర్పాటు: ప్రధాని మాక్మిలన్ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 9

బ్రిటన్‌లోని పత్రికల స్థితిగతులు, ముఖ్యంగా వాటి ఉత్పత్తి అమ్మకాలు మున్నగు విషయాలను పరిశీలించేందుకు బ్రిటిష్ప్రభుత్వం ఒక రాయల్ సమితిని నియమించటానికి నిశ్చయించింది. ఈ విషయాన్ని ప్రధాని మాక్మిలన్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పత్రికారంగంలో గుత్తవ్యాపార నరళిని నిరోధిస్తూ కార్మికపక్షంవారు ప్రబల ఉద్యమం ప్రారంభించారు ప్రధానపలితంగా ప్రభుత్వం రాయల్ సమితిని నియమిస్తోంది ఇటీవల బ్రిటన్‌లో నాలుగు పత్రికలు మూసివేయ బడినాయి.

బోనస్ కమిషన్ అధ్యక్షపదవి

శ్రీ జి. డి. అంబేద్కర్ అభిప్రాయం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9

బోనస్ కమిషన్ అధ్యక్షుడుగా శ్రీ యమ్ ఆర్ మెహర్ ప్రభుత్వం నియమించడంపై చెలరేగిన విమర్శలను భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి. డి అంబేకర్ నేడు ప్రస్తావించి యీ పదవికి ఎవరిని నియమించాలన్న విషయంలో ప్రభుత్వానికి సంపూర్ణాధికారాలు ఉన్నాయని అన్నారు యీవివాదాన్ని యజమానులే ప్రారంభించారనీ, ఇటువంటి కమిషన్లో సభ్యులను నియమించబడేవారికి స్వతంత్రతేకంగా ప్రచారం ప్రారంభించే అధికారం యజమానులకు ఉండే అటువంటి అధికారమే యజమానులు తమ క్రింది వారికి, కార్మికులకు ఇవ్వడం అవసరమని అయన సూచించారు. ఈ కమిషన్‌లో యజమానులు సహాయనిరాకరణం ప్రారంభిస్తే అసలు బోనస్ సమస్య పరిష్కారం కావాలన్న ఉద్దేశమే వారికి లేదని అర్థం చేసుకొనవలసి ఉంటుందని శ్రీ అంబేద్కర్ అన్నారు బోనస్ కమిషన్ పరిశీలనాంశాలలో కొద్దిపాటి మార్పులు అవసరమని తాను సంస అభిప్రాయమనికూడా అయన వివరించారు.

నిజామాబాద్‌లో కాంగ్రెసు వజ్రోత్సవాలు

నిజామాబాద్ ఫిబ్రవరి 9

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన కాంగ్రెస్ వజ్రోత్సవాలు ఇటీవల వైభవంగా జరిగాయి

ఈ సందర్భంలో క్రీడోత్సవాలను, పక్షోత్సవ పోటీలను నిర్వహించారు

ఈ నెల 5వ తేదీన జరిగిన బహిరంగ సభకు, పట్టణ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. కిషన్‌దాస్ అధ్యక్షత వహించారు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కె వి గంగాధర్ బహుమతి ప్రదానం చేశారు.

యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ సింగారావు వందన సమర్పణ చేశారు.

అంటువ్యాధుల నిర్మూలనాక్రమం

ప్రపంచ ఆరోగ్యసంస్థ అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రారంభించిన శీతజ్వరం నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించడానికి సుదృఢమైన కృషి చెయ్యవలసిందిగా 14వ ప్రపంచ ఆరోగ్యసంస్థ సమావేశంలో డాక్టర్ చందూ విజ్ఞప్తి చేశారు

ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ చందూ "చిక్కులతో కూడిన యీ కార్యాన్ని" జయప్రదం చెయ్యడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్థికపరిస్థితుల నుండి బయటపడటానికోసం పరిష్కార మార్గాన్ని కనిపెట్టాలని కూడా విజ్ఞప్తి చేశారు ఈ సంస్థకు కొత్తగా అధ్యక్షులైన డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ తమ ప్రసంగంలో ఈ సంస్థ తలపెట్టిన శీతజ్వరం నిర్మూలనా కార్యక్రమంవల్ల యిత్యాది "చాలా మటుకు తగ్గిపోయిందని" మశూచి, కలరా తదితర అంటువ్యాధులకు కూడా యిటువంటినిర్మూలనా కార్యక్రమాలు కొనసాగిస్తే సత్ఫలితాల నివ్వగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఆగ్నేయాసియాలో విపరీతంగా ప్రబలిన కుష్ఠువ్యాధి నిర్మూలనకు కూడా తగు చర్యలను గైకొనాలని కూడ వారు విజ్ఞప్తి చేశారు

సింహళ ప్రతినిధి ఒబేసేకరె మాట్లాడుతూ, ఆగ్నేయాసియాలో మశూచి నిర్మూలన పారిశుద్ధ్య పథకాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని కోరారు. మంచి నీటి సప్లయి పథకాలకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినందుకు అయన హర్షాన్ని వెలిబుచ్చారు కాంగోలో వైద్య సహాయానికి ప్రపంచ ఆరోగ్య సంస్థగడంగినందుకు అయన అభినందించారు

మలేరియా నివారణకు అమెరికా సహాయం

47.5 లక్షల డాలర్లు

ఈ సంవత్సరం, మలేరియా నిర్మూలనకు, త్రాగే నీరు సంపరాకి వైద్య పరిశోధనా పథకాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థకు అమెరికా 47 లక్షల 50 వేల డాలర్లు విరాళం యిస్తున్నట్లు అమెరికా ప్రతినిధి బర్నీనిటి ప్రపంచఆరోగ్యసంస్థ సమావేశంలో ప్రకటించారు

కొత్తగా స్వతంత్రం పొందిన దేశాలు ప్రపంచ ఆరోగ్య సంస్థకు శక్తికొలది విరాళాలిస్తున్నందుకు సతసం వెలిబుచ్చి సంస అరికావనరాలకు శక్తి కొద్దీ అమెరికా తోడ్పడగలదని మాట యిచ్చారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యవర్గంలో, నూతనంగా సభ్యత్వం పొందిన ఆఫ్రికా దేశాలకు సముచిత ప్రాతినిధ్యం లభించాలని అమెరికా ప్రతినిధి సూచించారు. (వచ్చేవారం కార్యవర్గం ఎన్నిక జరుగుతుంది)

నల్లగొండ జిల్లాలో 1325 క్రొత్త బావులు

నల్లగొండ, ఫిబ్రవరి 9

క్రొత్తగా ప్రారంభించిన బావులకు విరాళ పథకం క్రింద నల్గొండ జిల్లాలో మొత్తం 575 నూతన సాగునీటి బావులు త్రవ్వడానికి మంజూరీ లభించిందని జిల్లా కలెక్టరు శ్రీ అల్లా యార్ ఖాన్ ప్రకటించారు.

జిల్లా రెవిన్యూ, అభివృద్ధి శాఖాధికార్ల సమావేశంలో ప్రసంగిస్తూ అయన యీ విషయాన్ని తెలియజేశారు.

ఇందుకోసం రు. 4 31 లక్షలు కేటాయించారని, ఇది 1960-61 లో త్రవ్వే 750 బావులు కాక అదనపు కేటాయింపుగా ఉంటుందని కలెక్టరు చెప్పారు.

అదనంగా మంజూరైన యీ 575 బావులను జిల్లాలోని 19 నమితులకు పంచారు. నల్గొండ ప్రాంతానికి 200ల బావులు కేటాయించారు భువనగిరికి 180, మిరియాల గూడా ప్రాంతానికి 195 బావులు కేటాయించారు.

1961 మార్చిలో రెవిన్యూ క్రీడోత్సవాలు జరపాలని యీ సమావేశం నిశ్చయించింది. జిల్లాలో కరువు పరిస్థితులను, కరువు నివారణ చర్యలుగా చిన్న తరహా నీటి పారుదల, రోడ్డు పనులు ప్రారంభించే విషయాలను కూడా యీ సమావేశం చర్చించింది.

లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవము

ఫిబ్రవరి 17 నుంచి 27వరకు

యాదగిరి, ఫిబ్రవరి 9

యాదగిరిగుట్టపై శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవము ఫిబ్రవరి 17 నుండి ఫిబ్రవరి 27 వరకు వైభవంగా జరుగుతుంది.

స్వస్తివాచనము, అంకురార్పణము. ధ్వజారోహణ. జేగీపూజ, శేషవాహన సేవ హంసవాహన సేవ, పొన్నవాహన సేవ, సింహవాహన సేవ, అశ్వవాహన సేవ గజవాహన సేవ మొదలగు కార్యక్రమాలు యీ పది రోజులు జరుగుతాయి.

యాత్రీకుల నివాసమునకు దేవస్థానములో ధర్మశాలలు లైటు మొదలగు సౌకర్యాలన్నీ ఉన్నాయి

ఉపాధ్యాయుల సంఘ భవనానికి శంకుస్థాపన

భువనగిరి ఫిబ్రవరి 9

భువనగిరి నమితి ఉపాధ్యాయుల సంఘ కార్యాలయానికి శ్రీ వి పి రామచారి ఈ నెల 5వ తేదీన శంకుస్థాపన చేశారు

ఈ కార్యాలయాన్ని నిర్మించేందుకు శ్రీ గొంకెన అంజయ్య 350 గదరపు గజాలస్థలాన్ని విరాళంగా ఇచ్చారు.

ఆ పిదప జరిగిన రాష్ట్రఉపాధ్యాయుల సమావేశానికి శ్రీ జి ముత్తారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో మూగ, చెవుడు బాలల పాఠశాల ప్రిన్సిపాలు శ్రీ పరియార్ కావుస్‌గారి, వివేక వర్ధిని ఉన్నతపాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ సి ఎ చార్యను, ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఓ సంఘ అధ్యక్షులు శ్రీ ఎ శ్రీరాములుగారినిసన్మానించారు

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వెంకటపాపిరెడ్డి అతిథులకు స్వాగతమిచ్చారు.

శ్రీ రాఘవాచారి, శ్రీ కె వి నారాయణరెడ్డి గార్లకు సమితి ఉపాధ్యాయ సంఘం తరఫున శ్రీ జగన్నాథరావు స్వాగత పత్రం సమర్పించారు. అహోబిలసంఘ అధ్యక్షులు శ్రీ ఉమా మహేశ్వరరావు వందన సమర్పణ చేశారు

సంబాషణలు విఫలమైతే తారాసింగ్ ప్రాణ త్యాగం

బహిరంగ సభలో అకాలీ నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9

ప్రధాని మంత్రి నెహ్రూతో సంత్ ఫతేసింగ్ జరుపుతున్న సంభాషణలు విఫలమైతే పంజాబీ సుబాసాధనకు తాను ప్రాణత్యాగం చెయ్య దలచినట్లు అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు ప్రకటించారు.

ఢిల్లీ అకాలీ దళంవారు రాకబ్ గంజ్ గురుద్వారాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అకాలీ దళసభ్యులు, సిక్కులు పంజాబీ సూబా తప్పమరే రాజీ ప్రతిపాదనను అంగీకరించరాదని వారు హెచ్చరించారు పంజాబీ సుబా ఆందోళన జాతివిద్రోహక చర్యఅని, మాస్టర్ తారాసింగ్ పాకిస్తాను ఏజెంటుగా వ్యవహరిస్తున్నాడని కొందరు చేసిన ఆరోపణల ప్రసావిస్తూ, హిందూ జాతి రక్షణే సిక్కుల ఏకైక ధ్యేయమనీ పంజాబీ సుబా ఉద్యమం కంటె తమను అధికంగా ఆందోళన పరుస్తున్నవి యీ ఆరోపణలేనని పేర్కొన్నారు. హిందువులు సిక్కులు ఐక్యంగా పంజాబీ సుబాను సాధించాలని అయన అభ్యర్థించారు.

'సిక్కుల పవిత్ర గ్రంథమైన గురు గ్రంథ సాహెబ్'లోని కొన్ని ఉదాహరణలను ప్రస్తావిస్తూ శ్రీ ఫతేసింగ్, సిక్కులు, హిందువులు ఏరు కుటుంబానికి చెందిన వారనీ వాళ్ళ రెండుగా చీలిపోయే అవకాశం ఏమాత్రం లేదని అయన స్పష్టం చేశారు.

తను నొక్కి చెప్పారు. పంజాబీ సుబా విషయమై ప్రధానితో జరిగే సంభాషణలు ప్రశాంతంగాను, ఓర్పుతోనూ వ్యవహరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

సూర్యాపేటలో కృత్రిమ పిండోత్పత్తి కేంద్రం

భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు

నల్గొండ, ఫిబ్రవరి 9

నల్గొండ జిల్లా పరిషత్తు వ్యవసాయ, పశుపోషణ స్థాయీ సంఘం, జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ అధ్యక్షతను సమావేశమై సూర్యాపేటలోని కృత్రిమ పిండోత్పత్తి కేంద్రం భవన నిర్మాణానికి పరిషత్తు నిధుల నుండి 10,000 లను మంజూరు చేసింది. ఈ పథకానికినూర్యాపేటకు పంచాయతీ సమితి 10,000 లను ఇవ్వాలని కూడా తీర్మానించింది.

కేంద్ర ప్రభుత్వం పశుగణాభివృద్ధి పథకం క్రింద సూర్యపేటకు కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేసింది.

ఈ కేంద్రానికి రూ. 20,000 లు ఖర్చుతో ఒక వైద్యాలయ భవనాన్ని నిర్మించాలని సూర్యాపేట పంచాయతీ సమితి ప్రతిపాదించింది.

ఈ పంపిణీకై 20 జతల పొట్టేళ్ళను తెప్పిస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి చెప్పారు. బ్లాకుకొకపొట్టేళ్ళ కత చొప్పున పంపిణీ చేయ్యాలని పైస్థాయి సంఘం నిశ్చయించింది.

ఆయిల్ ఇంజన్లు కొనుక్కొనేందుకు తక్కావీ ఋణాలివ్వడానికి 108 వేలు మంజూరైంది.

శాసన పరిషత్తు సమావేశం

హైదరాబాదు, ఫిబ్రవరి 9

రాష్ట్ర శాసన పరిషత్తు 4వ సమావేశం ఫిబ్రవరి 20న సాయంకాలం 6. గం. లకు జరుగుతుంది.

పారిశ్రామికాభివృద్ధికి ప్రజలు ముందంజ వేయాలి

:(0):

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మణ్ ఉద్బోధ

హైదరాబాదు, ఫిబ్రవరి 9

ప్రజలు తమ నిలువ ధనాన్ని ఇండకు యితర వ్యాసంగాలకు గాక, పరిశ్రమల అభివృద్ధికి, నూతన పరిశ్రమలు నెలకొల్పడానికి వినియోగించాలని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి నేడు విజ్ఞప్తి చేశారు.

ఉత్తర భారత పర్యటన ముగించుకొని వచ్చిన పారిశ్రామికప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ వారు పై విధంగా విజ్ఞప్తి చేశారు.

లఘుపరిశ్రమల స్థాపనలో ఆంధ్రప్రదేశ్ గత పదేళ్ళలో మూడురెట్లు అభివృద్ధిని సాధించిందని వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ అనిల్ డే అన్నారు

లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ పరిశ్రమల నహాయక చట్టాన్ని సవరించడానికైప్రశిశీలనజరుగుతున్నదన్నారు వ్యక్తి పరిశ్రమలకు అధికతర సహాయం చెయ్యడానికి, యీ చట్టం క్రింద అప్పుగా ఇచ్చే డబ్బు సద్వినియోగ పడేట్టు చూడానికి వీలుగా యీ సవరణ జరుగనున్న దన్నారు

ఈ పారిశ్రామిక పరిశీలక బృందంలో పారిశ్రామికులు, అధికారులు మొదలైన వారు 50 మంది ఉన్నారు వీరు ఉత్తర భారత్ లో రెండు వారాలు పర్యటించి, వివిధ నగరాలలోని 90 పరిశ్రమలను సందర్శించి యీ ఉదయమే తిరిగి వచ్చారు.

పారిశ్రామిక పర్యటనలకు గాను యీ సంవత్సరం బడ్జెటులో రు 25,000 లు కేటాయించారు. గతమే నెలలో మొదటి బృందం పర్యటన జరిగింది ప్రస్తుత బృందం రెండవది. మార్చి నెలాఖరులోగా మూడవ బృందాన్ని పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అప్పాల మంజూరు, ముడిసరుకుల సరఫరా, ఫ్యాక్టరీ చట్ట నిబంధనల సడలింపు ద్వారా ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు అవసరమైన వసతులను కల్పించాలని యీప్రతినిధులు కోరారు

శ్రీ లక్ష్మణ్ బాపూజీ మాట్లాడుతూ ప్రజలు తమ డబ్బును బ్యాంకు నిర్మాణాలకో మరి దేనికో వినియోగిస్తున్నారే గాని, పరిశ్రమల అభివృద్ధికి, స్థాపనకు వినియోగించడం లేదన్నారు ప్రజలకు పరిశ్రమల స్థాపనా దృక్పథముంటే ఋణాలు, ముడిసరుకులు పెద్ద సమస్య కాదన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పథకాలను ప్రజలు చేపట్టే విధంగా చెయ్యడమే యీ పారిశ్రామిక పరిశీలనా పర్యటనల లక్ష్యమని వారు వివరించారు ప్రభుత్వం యీపారిశ్రామిక పరిశీలనా పర్యటన పథకాన్ని మరికొన్ని సంవత్సరాలు కొనసాగిస్తుందంటూ, యీపథకం రాష్ట్రాన్ని పారిశ్రామికం చెయ్యడానికి దోహదకారి కాగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు

శ్రీ అనిల్ డే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికా కాలంలో కనీసం జిల్లాకొక పారిశ్రామిక వాడని స్థాపించే బృహత్పథకాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు అదిలో హైదరాబాదు మాజీ మేయరు శ్రీ రోషన్‌అలీఖాన్‌పారిశ్రామికులతరఫున మంత్రికి స్వాగతం చెప్పారు

ముసునూరు పంచాయితీ సమితి మేళా ఉత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ముసునూరు, ఫిబ్రవరి 9

ముసునూరు పంచాయితీ సమితి ఆధ్వర్యమున ఈ నెల మూడవ తేదీ నుండి అయిదవ తేదీవరకు మేళా వుత్సవములు అతివైభవంగా జరిగాయి.

8వ తేదీన పుడయం 8.00 గంటలకు మేళా వుత్సవాలు ప్రారంభింపబడినవి

శ్రీ పాటిబండ్ల శ్రీ రామయ్యగారు పతాకావిష్కరణ చేశారు

9 గంటలకు వాణిజ్య పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ యల్. వి. యల్. నరసింహారావు ప్రదర్శన ప్రారంభం చేశారు.

ఆటల-పోటీలు :- మహిళా కార్యక్రమములు శిశు ప్రదర్శనం వినోద కార్యక్రమములు పశు ప్రదర్శనం భజన బృందగాన ప్రదర్శనం వస్తు ప్రదర్శనములు కూడా ఏర్పాటు చేయబడినవి.

5వ తేదీ రాత్రి కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శాసన సభ్యులు జి శివరామప్రసాద్‌గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది.

సమితి అధ్యక్షులు శ్రీ దాసరి వెంకటసుబ్బయ్య గారు సమితి తరఫున స్వాగత వచనం పలికారు. పంచాయితీ సమితులు వంటి విధులను గూర్చి శ్రీ అక్కనేని భాస్కరరావు మాట్లాడారు

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బి వి సూర్యారావు, సమితి నివేదిక చదివారు. తరువాత మండుల వెంకటేశ్వరరావు కూడా మాట్లాడారు

మేళా ఉత్సవములలో జరుపబడిన పోటీలలో గెలుపొందిన వారికి రిజర్వు బ్యాంకు డైరెక్టరు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య బహుమతి ప్రదానం చేశారు

శ్రీ పాటిబండ్ల శ్రీ రామయ్యగారు వందన సమర్పణ చేశారు.

కాగజ్ నగర్ నాయకుల కేసు సెషన్సుకు బదిలీ

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 9

కార్మిక నాయకులు జి సంజీవరెడ్డి బాబు, అలెగ్జాండర్ నిజాం తదితర 33 మందిపై పోలీసులు పెట్టిన అభియోగాల, విచారణ స్థానిక మేజిస్ట్రేటు కోర్టులో నిన్నటితో పూర్తయింది. నిందితులు నేరంచేసినట్టు స్థూలంగా నిర్ణయించి కేసును సెషన్సుకు బదిలీ చేశారు.

హత్యా ప్రయత్నం, దోపిడి దొంగతనం నిసిద్ధ సమావేశాలు జరపడం అనే నేరాలు వారిపై మోపారు.

భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు నైన యీనిందితులు గత సంవత్సరం డిశెంబరు 27 న సిర్పూరు కాగితాల మిల్లు ప్రధాన కార్యదర్శి ఇంటిపైన, అధికారుల ఇండ్లపైనదాడిచేశారనీ, అనేక పాకలను తగులబెట్టారనీ పోలీసుల అభియోగం.

హైదరాబాదు, ఫిబ్రవరి 9

విశాఖపట్నంలో ఉంటున్న, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల అసిస్టెంటు కమిషనరు కార్యాలయాన్ని హైదరాబాదులోని నిలోఫరు అనుపత్రి ఎదురుగా ఉన్న రెడ్‌హిల్స్, ఇంటి నెం. ఎఫ్, 9. 378కి మార్చారు,

జనాభా లెక్కల సేకరణ

గవర్నరు సందేశం

హైదరాబాదు ఫిబ్రవరి 10

జనాభాలెక్కల సేకరణ కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ క్రింది సందేశం పంపారు

మన దేశంలో పదవదశవార్షిక జనాభాలెక్కల సేకరణ కార్యక్రమం యీవాళ ప్రారంభమవుతోంది ప్రపంచంలో అన్ని దేశాలలోనూ జనాభాలెక్కల సేకరణ ప్రాముఖ్యం నానాటికి హెచ్చుతోంది మనదేశంలో సరియైన సమగ్రమైన జనాభా లెక్కలు సేకరించ వలసిన అవసరం యీనాడున్నంత ఎక్కువగా ఇంతకు ముందెన్నడూ లేదు మనదేశం త్వరితగతిని పురోగమిస్తోంది నిరిష్టమైన లక్ష్యాలతో, మనం పంచవర్ష ప్రణాళికలను అమలు జరుపుతున్నాం. దేశపు సాంఘిక ఆర్థికపు అభివృద్ధికి ఉత్తమ ప్రణాళికలు రూపొందించుకోవాలంటే ముందిబలాన్ని గురించి, అక్షరాస్యత, వృత్తులు మొదలగు విషయాలను గురించి మనం సరిగా తెలుసుకోవాలి ఈ సమాచారాన్ని రహస్యంగా వుంచాలని చట్టం నిర్దేశిస్తోంది. ఏ వ్యక్తి తరఫునా లేదా ఏవ్యక్తికి వ్యతిరేకంగానూ యీ సమాచారాన్ని ఉపయోగించరాదు అందువల రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ జనాభాలెక్కల గణకులతో హృదయపూర్వకంగా సహకరించాలనీ, వారు వేసే ప్రశ్నలకు సమగ్రమైన, వాస్తవికమైన సమాచారం చెప్పాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే దాదాపు అరవై వేలమంది జనాభాలెక్కల సేకరణ కార్యక్రమానికి నియోగితులయ్యారని తెలుస్తోంది వారిపని క్లిష్టమైనదీ, శ్రమతోకూడుకున్నది అనడంలో సందేహంలేదు వారు శ్రద్ధతోనూ, పట్టుదలతోనూ యీ కృషిని నిర్వహించగలరని నా విశ్వాసం. వారికృషి జయప్రదమగుగాక

ఉర్దూభాష

షేర్వానీ ప్రభృతుల ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 9

14 జాతీయ భాషలలోనూ 'ఉర్దూ' కూడా ఒకటి కనుక జనాభా లెక్కల సేకరణ సందర్భంలో ఉర్దూకు న్యాయం కలిగేటు చూడాలని శ్రీయుతులు హెచ్ కె. షేర్వానీ, శ్రీనివాస లాహోటీ, అబిద్ అలీఖాన్, హబీబుర్రహమాన్, జానకీప్రసాద్ ప్రభృతులు ఒక సంయుక్త ప్రకటనలో నేడు విజ్ఞప్తిచేశారు

"రేపటినుండే జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం ప్రారంభం కానున్నది రాష్ట్రంలో రెండవ ప్రాంతీయ భాషగా ఉర్దూను ప్రభుత్వం గుర్తించింది. అయితే ఉర్దూ మాతృ భాషగా కలవారు జనాభా లెక్కలలో తమ మాతృ భాషను నమోదుచేయించే పద్ధతిమీద యీ భాష భవిష్యత్తు ఆధారపడి ఉన్నది. ఉర్దూ మాతృ భాషగా కలవారందరూ తమ మాతృభాషగా 'ఉర్దూ'ను నమోదుచేయించాలనీ, 'హిందూస్తానీ' అని నమోదుచేయించ వద్దనీ విజ్ఞప్తి చేస్తున్నాం. చదువురానివారికి యీ విషయాన్ని చదువుకున్న వారు వివరించి వారు ఇంట్లో మాట్లాడే భాష ఉర్దూ అయితే దాన్ని హిందూస్తానిగానో 'తురకం'గానో కాక 'ఉర్దూ'గానే నమోదు చేయించాలని కూడా ప్రాధిస్తున్నాం" అని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణాఫ్రికాలో ఆసియ వ్యవహారాల శాఖ

భారతీయుల సణగదొక్కుట

ద్వితీయ ప్రణాళికలో నల్గొండజిల్లా అభివృద్ధి

జిల్లాకలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ ప్రకటన

నల్గొండ, ఫిబ్రవరి 10

ద్వితీయ ప్రణాళిక పథకాలను అమలు చేయటంవలన, వెనుకబడిన నల్గొండ జిల్లా అతివేగంగా పురోగమించ కలుగుతున్నదని జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్‌ఖాన్ నేడొక పత్రికా ప్రకటనద్వారా తెలియచేస్తున్నారు.

ఈ జిల్లాకు ద్వితీయ ప్రణాళికలో రు. 4 56 కోట్లు కేటాయించినట్లు, అందులో, డిసెంబరు ఆఖరునాటికి రు 3 69 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆయన ప్రకటించారు.

హుజూర్‌నగరు పంచాయతీసమితి ప్రాంతంలో పదిగ్రామాలలో సమూనా పథకాలు కొనసాగించారు ఈ పథకాలక్రింద చిన్నరైతులకు కావలసిన ధనసహాయాన్ని చేయాలని భావించారు

సమాజ వికాస కార్యక్రమాన్ని ప్రస్తావించి జిల్లాను 19బ్లాకులక్రింద విభజించినట్లు ఇందులో 14 బ్లాకులలో ఇప్పటికే పనిజరుగుతున్నట్లు కలెక్టరు అన్నారు.

పంచాయతీ రాజ్యం అమలయిన నాటినుండి సమాజ వికాస కేంద్రాలలో పని చురుకుగా సాగుతున్నదన్నారు. జిల్లాపరిషత్తు యీ జిల్లా అభివృద్ధికై ఒక పథకాన్ని తయారుచేసిందనీ, దీనికి రు. 17 59 లక్షలు ఖర్చవుతుందనీ అన్నారు. సమాజ వికాస కార్యక్రమంక్రింద రు.72 87 లక్షలు కేటాయించినట్లు ఇందులో రు 64 77 లక్షలు ఇప్పటికే ఖర్చయినట్లు సమితి అధ్యక్షులంతా యీ కార్యక్రమాల్లో తగిన ఆసక్తి చూపుతున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

నీటి పారుదల పథకాలను ప్రస్తావించి, దేవరకొండ తాలూకాలోని భీమవల్లి పథకం, హుజూర్ నగర్ తాలూకాలోని వేములూరు పథకాలు పూర్తయినాయనీ, వాటిలో మొదటిదానికి రు 8 12 లక్షల, రెండవదానికి 10 లక్షలు ఖర్చయిందనీ అన్నారు

భీమవల్లి పథకంక్రింద 1860 ఎకరాలకు, వేములూరు పథకం 5500 ఎకరాలకు నీరు సరఫరా చేస్తుంది

మూసీనది మీద మూర్యాపేట తాలూకాలో సోలిపేట వద్ద మరో మధ్యరకపు పథకం నిర్మాణమవుతున్నది దానికి రు 2 50 కోటు ఖర్చవుతుంది దానిని జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలని భావిస్తున్నట్లు కలెక్టరు ప్రకటలో వెల్లడించారు.

ఈ పథకం పూర్తయితే కరువు ప్రాంతాలయిన సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడా తాలూకాలలో 38 వేల ఎకరాలకు నీరు సరఫరా అయి 19 టన్నుల అపార ధాన్యం అదనంగా పండుతుంది

ఇంతవరకు ఈ పథకం క్రింద 6 వేల ఎకరాలను అభివృద్ధిలోకి తెచ్చారు

లఘు పరిశ్రమల క్రింద రు 19 88 లక్షలు కేటాయించారు దాదాపునూరు పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటుచేశారు ఇందులో 18 చేనేత సహకార సంఘాలున్నాయి

280 చిన్న వరపతి సంఘాలు 2 భూమితనఖా బ్యాంకులు, 2 మార్కెటింగు సొసైటీలు, 3 సహకార వ్యవసాయ కేంద్రాలు కూడా ద్వితీయ ప్రణాళికలో ఏర్పాటయినవి.

వైద్య సౌకర్యం కూడా వృద్ధి అయింది భువనగిరి, నకరకల్లు సూర్యాపేట, మిర్యాలగూడ, పెద్దపూర, దేవరకొండ, చౌటుప్పల్లి చింతపల్లి సమితులలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించారు

కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద 7 కుటుంబ నియంత్రణ ఆస్పత్రులు నెల కొల్పారు.

విద్యారంగంలో, 1956 లో ఏర్పడిన నాగార్జున కళాశాలలో పి యు స; బి ఎ; బి. యస్ సి;కోర్సులున్నాయనీ యీ కళాశాలను యీ మధ్యనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని అన్నారు 383 సూతన ప్రాథమిక పాఠశాలలను 56 జూనియర్ బేసిక పాఠశాలలను 2 బహుశాఖా సాధక పాఠశాలలు 4 బేసిక్ పాఠశాలలను ద్వితీయ ప్రణాళికలో ప్రారంభించారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం క్రింద 22 గ్రామాలకు విద్యుత్ సరఫరా అయింది నల్గొండ పట్టణానికి కావలసిన నీటి సరఫరా పథకం కొనసాగుతున్నది, ఈ పథకానికి సు 15 లక్షలవుతుంది'

కార్పొరేషన్ ప్రత్యేక సంఘాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

గత ఆరేళ్ళలోనే ఏర్పాటైన హైదరాబాద్ నగర పాలక సంస్థలో ప్రత్యేక సంఘాలు యిప్పుడు పని ప్రారంభించాయి

ఆయా ప్రత్యేక సంఘాలలో యీ క్రింద వారు సభ్యులు

వర్క్స్ కమిటీ: అధ్యక్షులు శ్రీ సంజీవ్ సింగ్ ఉపాధ్యక్షులు శ్రీ వి వెంటయ్య

అర్బాయ్‌సంఘం అధ్యక్షులు శ్రీ కె ఆర్ అబ్బయ్య ఉపాధ్యక్షులు శ్రీ పి రేశం

విద్య, ప్రచార సంఘం అధ్యక్షులు శ్రీ శంకర్ సింగ్ వర్మ ఉపాధ్యక్షులు: శ్రీమతి ఆశాదేవి

నియమ నిబంధనలు

ఈ ప్రత్యేక ఉపసంఘాలు సరిగ్గా పని జెయ్యడానికిగాను హైదరాబాదు నగర పాలక సంస్థ ఒక నిబంధనావళిని రూపొందించింది ప్రతి ఉపసంఘంలోను 16 గురికిమించి సభ్యులుండరాదు ఏ కౌన్సిలర్ కూడా ఇకే సారి రెండు ఉప సంఘాలకు మించి సభ్యుడుగా ఉండరాదు ప్రతి ఉపసంఘ సంవత్సరానికి మించి పని చెయ్యరాదు.

ఈ విధంగా నియమించిన ఉపసంఘం తొలి సమావేశాన్ని కమిషనర్ నిర్ణయించిన తేదీన నిరీక్షప్రదేశంలో సమావేశం కావాలి ఉపసంఘాలు కనీసం నెలకొకసారైనా సమావేశం కావాలి కమిషనర్ కాని మేయర్ కాని, సగం మంది సభ్యులుగాని కోరితే ఈ ఉప సంఘాలు ప్రత్యేక సమావేశాలు జరగాలి.

ఎన్నికల సంఘంలో హరిజనులకు స్థానం

తెలంగాణా నిమ్నజాతుల సమాఖ్య క్యావర్ తీర్మానం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్

ఎన్నికసంఘంలో హరిజనులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణా వెనుకబడిన వర్గాల సమాఖ్య కార్యవర్గం ఈనెల 4న సమావేశమై కోరింది

శ్రీ జె హెచ్ కృష్ణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు

కేంద్రరైల్వే శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు

శ్రీ కృష్ణమూర్తి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, తొమ్మిదిమంది సభ్యులుగల ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో హరిజనులకు ప్రాతినిధ్యం లేకుండటం శోచనీయమని రాష్ట్ర జనాభాలో 25 శాతం వున్న హరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు

జంటనగరాలలోని కాంగ్రెస్ కమిటీలలోనికి కూడా హరిజనులను కోఆప్ చేసుకోవాలనీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం వారు తీసుకోవాలని కూడా మరొక తీర్మానంలో కోరారు.

హిందీ విద్యార్థుల కవితా పోటీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

మార్వాడీ హిందీ విద్యాలయ ఉన్నత పాఠశాల అధ్యక్షుడు ఆంధ్ర విద్యాలయ హిందీ కవితా పోటీలు ఈనెల 16, 17, లలో జరుగుతాయి

హిందీ కవితలో "అంత్యాక్షరి" "సమాస పూర్తి"లో ఈ పోటీలు ఉంటాయి

జంటనగరాలలో హిందీ బోధనా భాషగాగల ఉన్నత విద్యాలయాలలోని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు పోటీలో పాల్గొనే వారు 14వ తేదీలోగా తమ పేర్లను పంపుకోవాలి.

"సమస్యాపూర్తి" పోటీ ఈనెల 16న "అంత్యాక్షరి" పోటీ 17న జరుగుతాయి.

ఉద్యోగంలో ఉండగా మరణించిన ప్రభుత్వోద్యోగుల సంతానానికి ఉపకార వేతనాలిచ్చే పథకాన్ని ఆంధ్ర ప్రాంతానికి కూడా విస్తరించారు దీనికి సంబంధించిన నియమావళిని తదనుగుణంగా ప్రభుత్వం సవరించింది.

గ్రంథాలయశాస్త్ర పట్టప్రదానోత్సవం

హైదరాబాదు ఫిబ్రవరి 10

గ్రంథాలయ శాస్త్రంలో ఉత్తీర్ణులైనవారికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎమ్ శేషాచలపతి ఈనెల 12వ సాయంత్రం వివేకవర్ధనీ కళాశాలలో పతకాలు పత్రాలు ప్రదానం చేస్తారు.

పరీక్షా సమయ సూచికలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

మార్చి ఏప్రిల్ నెలలో జరిగే ఉస్మానియా విశ్వకళాపరిషత్తు పరీక్షల కాలసూచికలు ఆయాకళాశాలల నోటీసు బోర్డులపై అతికించారు. వాటిని విద్యార్థులు చూసి, ఏదైనా పొరపాటు ఉన్నట్లయితే ఫిబ్రవరి 20 లోగా తమతమ కళాశాలల ప్రిన్సిపాళ్ళకు తెలియచేయాలని విశ్వకళాపరిషత్తు పరీక్షా విభాగంవారొక పత్రికా ప్రకటనలో జరిస్తున్నారు

సింగరేణి కార్మికులకూ నిర్వాహకులకూ రాజీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 10

గనుల వివాదంలో మధ్యవర్తి సమర్పించిన తీర్పును అమలుజరిపే విషయమై సింగరేణి బొగ్గు గనుల నిర్వాహక వర్గానికీ, కొత్తగూడెం కార్మిక సంఘానికి మధ్య ఈవేళ రాజీ ఒప్పందం కుదిరింది

సింగరేణి గనులకుసంబంధించిన విషయాల నిమిత్తం మధ్యవర్తి తీర్పుకు బద్ధులుగా ఉండటానికి వీరు అంగీకరించారు

ఏదైనా ఒక విషయం ఎంతవరకు తమకు వర్తిస్తుంది అనే విషయంపై వివాదం ఏర్పడ్డప్పుడు అట్టి వివాదాన్ని పరస్పరసంప్రదింపులద్వారా పరిష్కరించుకోడానికి ఉభయపక్షాల వారూ అంగీకరించారు

గనుల వివాదం మధ్యవర్తి సిఫారసులను అమలుపరచిన తదితర బొగ్గు గనులలో బొగ్గు అమ్మకం ధరను టన్నుకు 12 నయా పైసా చొప్పున పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎలా అనుమతించిందో అదేవిధంగా సింగరేణి గనులలో ధరను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించిన తేదీ నుండి ఈ సిఫారసులను అమలు జరపాలని ఈ ఒప్పందంలో అంగీకరించారు

కార్మికుల తరఫున ఈఒప్పందంపై పార్లమెంటు సభ్యుడు శ్రీ టి బి విఠలరావు, కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్ కొమరయ్య, సంయుక్తకార్యదర్శి శ్రీ ఐ నూర్యారావు, శ్రీ షేక్ మహబూబ్ ప్రభృతులు సంతకాలు చేశారు మేనేజ్‌మెంటు తరఫున జనరల్ మేనేజరు శ్రీ ఎస్ కె నార్గుండ్‌కర్, డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎల్ ఆర్. శర్మ సంతకాలు చేశారు

అఖిలభారత వెనుకబడిన జాతుల సమాఖ్య సమావేశాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

అఖిలభారత వెనుకబడిన జాతుల సమాఖ్య సర్వసభ్య సమావేశం, కార్యవర్గ సమావేశాలు మార్చి 31 న హైదరాబాదులో జరుగుతాయి

ఈ సమాఖ్య అధ్యక్షులు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌ను, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్యదర్శి శ్రీ కె ఎస్ రావు ఈవేళ బేగంపేట విమానాశ్రయంలో కలుసుకుని ఈ తేదీని నిశ్చయించారు

ఇండియా మంచినీటివసతులకు ప్రపంచారోగ్య సంస్థ సహాయం

ధన, వస్తురూపేణా జరగాలని భారత ప్రతినిధి డాక్టర్ టి. ఆర్. టాండన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారత ప్రభుత్వం దేశమంతటికీ ఆధునిక మంచి నీటివసతులు కల్పించే పథకాన్ని అమలు జరపవలసి వుంది. ఇందు కవసరమయిన ధనం, పరికరాలు విదేశాలనుంచి సహాయం చేయించడానికి ప్రపంచారోగ్య సంస్థ నిర్దిష్టమైన విధానాలు రూపొందించా"లని డాక్టర్ టి. ఆర్ టాండన్ ఆ సంస్థ 14వ వార్షిక సమావేశాన్ని అర్థించారు.

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా కార్యదర్శి శ్రీ టాండన్, మన దేశ ప్రతినిధిగా ప్రపంచారోగ్య సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ నిన్న ఈ విజ్ఞప్తి చేశారు.

"మంచినీటి సరఫరా పథకాలను అమలు పరిచడానికి కావలసిన వివరాలను తయారుచేసేవారు, నిర్మాణ నిర్వాహకులకు భారత దేశంలో కొదువలేదు కాని ఇందుకవసరమైన ధనం, వస్తు పరికరాలను మాకు తగినన్నిలేవు అంతర్జాతీయ సంస్థల ద్వారా మాకీ ధన, వస్తు సహాయం విరాళంగాగాని, ఋణాలుగా గాని లభింప జేయడానికి ప్రపంచారోగ్య సంస్థ నిర్దిష్ట విధానాలు సూచించాలని కోరుతున్నాం యీ సహాయంవల్ల మా కోట్లాది ప్రజలు యీ సంస్థకు, సాయపడిన వారికి కృతజ్ఞులయి వుండగలరు" అని శ్రీ టాండన్ వివరించారు

"భారతదేశం తృతీయ ప్రణాళికలో సురక్షిత నీటి సరఫరాపథకాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రపంచ దేశాలన్నిటి కంటె అధికంగా యీ పద్దుకు ఖర్చుచేయాలని ఉద్దేశిస్తున్న" దని డాక్టర్ టాండన్ వెల్లడించారు

శ్రీ టాండన్ ఈపదుకు భారత దేశం ఇప్పటికే 20 కోట్ల డాలర్లు ఖర్చుచేసిందని,అందులో 220లక్షలు ప్రపంచారోగ్యసంస సహాయం చేసిందని వివరించారు

ఇరుగు పొరుగుదేశాలుకూడా మలేరియా నివారణోద్యమాన్ని చేపట్టకపోతే, భారతదేశం పూర్తిగా ఫలితాలనీయలేదని శ్రీ టాండన్ చెప్పారు. పాకిస్థాన్, బర్మా, నేపాల్, దేశాలు యీ కార్యక్రమం చేపట్టేటట్లు కృషి చేసిన ప్రపంచారోగ్య సంస్థను ఆయన అభినందించారు.

క్రిమిసంహారిక, మలేరియా నిరోధక ఔషధాల ఉత్పత్తి పరిశోధనలకు యీ సంస్థ మరింత కృషిచేయాలని శ్రీ టాండన్ సూచించారు

బోదకాలు, కలరా, కుష్టువ్యాధులపై యీ సంస్థ కృషిని కేంద్రీకరించాలని డా॥ టాండన్ నొక్కివక్కాణించారు

శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి అకాల మరణానికి ఆంధ్ర విశ్వసాహితి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సాంబశివరావు తమ తీవ్రసంతాపాన్ని తెలియజేస్తూ ఒక పత్రికా ప్రకటన చేశారు

బ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శనలు

హైదరాబాదు, ఫిబ్రవరి 10

భారత రిజర్వు బ్యాంకు హైదరాబాదు శాఖ ఉద్యోగులు ఈ వేళ గన్‌ఫౌండరీ లోని తన కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు చేశారు జాతీయ పారిశ్రామిక (బ్యాంకు వివాదాల) ట్రిబ్యునలు బొంబాయి వారు, తమ తాత్కాలిక సహాయం కోరికను నిరాకరించి నందువల్ల నిరసన ప్రదర్శనలు చేయవల సిందిగా అఖిల భారత రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపు పై ఈ ప్రదర్శనలు జరిగాయి

తమ కరువు బత్తాలను పెంచాలనీ తాత్కాలిక సహాయం మంజూరు చేయాలనీ ప్రదర్శకులు కోరారు.

ఇతర బ్యాంకుల ఉద్యోగులు కూడా వీరితో కలిశారు వీరంతా కలిసి ఒక నిరసన తీర్మానాన్ని, మంజూరు చేశారు

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం సమాప్తం

హైదరాబాద్, ఫిబ్రవరి 10

40 రోజుల పాటు జంట నగరాల ప్రజలకు విజ్ఞాన వినోద విలాసాలను సమకూర్చినఅఖిలభారతపారిశ్రామిక ప్రదర్శనం ఈ పూటతో అఖరైంది ఈ వేళ ప్రదర్శన మైదానం నిండా జనం క్కిక్కిరిసి పోయారు 'మేళా' జరిగిట్టునగా, నేల యీనినట్టుగా ఉంది అయితే నిర్వాహకులు ఏ లాంటి దుస్సంఘటనలూ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు

ఈ సంవత్సరం ప్రదర్శన 21 వదియీ సారి ఒక నేవు పరిశ్రమల ప్రాధాన్యాన్ని హెచ్చించడం జరిగితే మరోవైపు వ్యవసాయ ప్రదర్శనం అయితేనేం పశు, పక్షి కోళ్ళ ప్రదర్శనాలైతేనేం వాటి ప్రత్యేకతలను మెరిపించాయి కేంద్ర వ్యవసాయ శాఖ ఉప మంత్రి శ్రీ కృష్ణప్ప ఈ సంవత్సరం ఏర్పాటైన వ్యవసాయ ప్రదర్శనాన్నీ, కోళ్ళ ప్రదర్శనాన్ని వేనోళ్ల కొనియాడాయి

సమాజాగ పౌరసంబంధశాఖవారు ప్రదర్శన సంఘంవారు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనాలు అత్యంత ప్రజాదరణను చూరగొన్నాయి

కేరళలో రోజుకు వెయ్యిమందిజననం

తిరువేంద్రం, ఫిబ్రవరి 10

కేరళ రాష్ట్రంలో రోజుకు వెయ్యిమంది చొప్పున జనన మందుతున్నారు.

ఈజనాభా పెరుగుదల యిదేవిధంగా కొనసాగితే, ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న 10 లక్షల మందికి 10 ఏళ్ళలో ఉద్యోగవసతి కల్గించినా అనాటికి మళ్ళా కొత్తగా మరో 35 లక్షల మంది నిరుద్యోగులు సిద్ధమౌతారని ఉద్యోగ సాధక శాఖాధిపతి పేర్కొన్నారు

ప్రభుత్వ సిబ్బందికి సాలుసరి సెలవు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

ప్రభుత్వోద్యోగులను ఏడాది కొకసారిగానే లేదా క్రమంతప్పకుండా మరేవిధంగానీ సెలవు తీసుకొవలసిందిని ప్రోత్సహించడ నువుతుంది

ప్రభుత్వోద్యోగులు సమరంగా విధులు నిర్వహించడానికిగాను వారు ఒక క్రమంలో సెలవు తీసుకుంటూ తదువాత నవోత్సాహంతో పనిలోకి రావడం వాంఛనీయం అని దేశీయాంగమంత్రిత్వ శాఖ ఒక సర్క్యులరులో పేర్కొన్నది

ఒకేసారి దరఖాస్తుదారులకు సెలవు మంజూరు చేయడం వీలు లేకపోతే, ఒకరితరువాత ఒకరికి సెలవు ఇచ్చేందుకు వీలుగా దళవారీ క్రమాన్ని తయారుచేయాలని అధికారులను కోరారు

మధిర తాలూకాలో విద్యాప్రగతి

మధిర, ఫిబ్రవరి 10

మధిర తాలూకా విద్యావిషయంగా చాలా ప్రగతిని సాధించింది అనేక గ్రామాలలో ప్రభుత్వం పాఠశాలలను నిర్మించింది మిగిలిన గ్రామాలలో ప్రతిసంవత్సరం కొన్ని పాఠశాలల నిర్మాణానికి విరాళాలు మంజూరు చేస్తున్నారు ఈ సంవత్సరం మూడు నాలుగు పాఠశాలల భవనాల నిర్మాణానికి విరాళాలు మంజూరైనాయి. అందులో రాయపట్నం, అతుకూరు పాఠశాల భవనాల నిర్మాణం సాగుతున్నది మధిరలో గ్రామస్తులు దానం చేసిన భూమిలో లక్ష రూపాయల వ్యయంతో ప్రాతిపదిక విద్యాశిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు ఇందులో ఏటా వందమంది ఉపాధ్యాయులకు శిక్షణ గమవుతారు రెండు సంవత్సరములనుండి మధిరలో బాలికా పాఠశాల నడుస్తున్నది. ప్రభుత్వం ఈ పాఠశాలకు హాస్టలు భవనాన్ని ఇచ్చివేసింది దీనికి కాంక్రీటు వసారా నిర్మాణానికి రు. 16 000లు మంజూరైనాయి జిల్లాపరిషత్తు వారుగూడా సహకరించి త్వరలోనే దీని నిర్మాణాన్ని ప్రారంభిస్తారు

పెకండరీ గ్రేడు శిక్షణ పొందుతున్న అందరైమంది ఉపాధ్యాయినులు రెండువేల వ్యయంతో వసతి గృహాన్ని నిర్మించుకున్నారు. హరిజన విద్యార్థులకోసం మరో వసతి గృహ నిర్మాణం జరిగింది ఏగురు విద్యార్థులచే ప్రారంభమైన ఈ హరిజన హాసలులో ప్రస్తుతం 70మంది విద్యార్థులున్నారు ప్రజలు ప్రభుత్వం పరస్పర సహకారంతో గ్రామాలలో పాఠశాలల నిర్మాణం జరుగుతున్నది

ఈ వివరాలను ఇక్కడ జరుగుతున్న కాంగ్రెసు వజ్రోత్సవాల సందర్భంలో కాంగ్రెసు నాయకులు తెలయజేశారు (స్వ వి)

* * *

మైలతుత్తం తెచ్చిన ముప్పు. తిప్పలు

మధిర, ఫిబ్రవరి 10

మైలుతుత్తం అన్నంలో కలిసి, అన్నాన్ని ఆరగించడం వల్ల ఇక్కడ సింగు సత్యనారాయణ ముగ్గురు పిల్లలు, బావమరిది, ఆసుపత్రిలో చేరవలసి వచ్చింది.

శ్రీ సింగు సత్యనారాయణ, వివాహాది శుభకార్యాలకు పూల పల్లకీలు అద్దెకిస్తుంటారు. పూలపల్లకీని రంగు కాగితాలతో అలంకరించడానికి మైదాపిండిలో మైలుతుత్తాన్ని కలిపి ఉడికించి 'జిగురు' తయారు చేస్తాడు. అలా తయారు చేసిన గరిచెను కడగకుండా మరచిపోయారు. ఆ గరిబెతోనే అతని భార్య అన్నాడు వంట చేసింది ఆ అన్నాన్ని తన తమ్మునికి ముగ్గురు పిల్లలకూ వడ్డించింది. వారు భుజించారు.

భోజనాలైన తర్వాత దాదాపు రెండు గంటలకు ఈ నలుగురూ వాంతులు చేసుకొని స్పృహతప్పి పడిపోయారు. వీరిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

(స్వ. వి)

మార్చి 4 న జరగవలసిన పోలీసు డాన్సు కార్యక్రమం వాయిదా పడింది.

అణ్వస్త్రాలనుంచి ప్రపంచాన్ని ఆరోగ్యసంస్థయే రక్షించాలి

నైజీరియా మంత్రి శ్రీ ఇబ్రహీం ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

"సహారాలోని అణుపరీక్షల ప్రమాదం నుండి మమ్ము, మేము రక్షించుకునే సదుపాయాలు లేవు అందుపల్ల మేము ప్రపంచారోగ్య సంస్థపైనే ఆధారపడుతున్నా"మని నైజీరియా ఆరోగ్య మంత్రి శ్రీ ఇబ్రహీం ప్రపంచ ఆరోగ్య సంస్థ సభలో అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి మానవ స్వత్వ సంస్థల కృషినే అవహేళనచేసే అణు పరీక్షల అంతానికి యీ సమావేశం విజ్ఞప్తి చెయ్యాలని పలువురు ప్రతినిధులు అభ్యర్థించారు.

ఇరాక్ ముఖ్య ప్రతినిధి శ్రీ అక్వాబీ సయ్యద్ మాట్లాడుతూ మానవత, శాంతి పరిరక్షణకై అణు పరీక్షలను నిషేధించాలన్నారు.

ఈ అణు ప్రయోగాలను గురించి మొదట ప్రస్తావించిన జెకోస్లోవేకియా అరోగ్యమంత్రి శ్రీ ప్లోధార్ మాట్లాడుతూ చావూ బ్రతుకు యుద్ధము శాంతి అనే సమస్యలపై మానవ ఆరోగ్య జీవనాలకై యుద్ధం సాగించే ఈ ఏకైక సంస్థ దృఢమైన, స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాలని అభ్యర్థించాడు

అణు పరీక్షల నిషేధం, సంపూర్ణ నిరాయుధీకరణ వలనతత్వం తుదముట్టింపు అభ్యర్థనలను ఈ సంస్థ సమర్థించాలని ఆయనన్నారు. శ్రీ పోథార్ ఇంకా మాట్లాడుతూ చైనా, మంగోలియా, ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాంలను గూడ యీ సంస్థలో సభ్యులుగా జేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు మలేరియా నిర్మూలనా కార్యక్రమం ప్రోత్సాహకరమైన ఫలితాలను సాధించిందని, వెనుకబడిన దేశాలలో ప్రత్యేకంగా అభివృద్ధికాలో యీ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత పరచాలని పలువురు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

గుజరాతీ గవర్నరుకు భ్రాతృ వియోగం

హైదరాబాదు, ఫిబ్రవరి 10

గుజరాత్ గవర్నరు శ్రీ మొహిదీన్ వాజ్ జంగ్ సోదరుడు శ్రీ తురాబ్ అలీ గుండె జబ్బు వల్ల ఈ వేళ ఉదయం ఇక్కడ మరణించారు.

తురాబలి బ్రహ్మచారి ఆయన వయస్సు 75 సంవత్సరాలు నైజాం నవాబు తపాలా శాఖలో పోస్టు మాస్టర్ జనరల్‌గా ఆయన ఉద్యోగం చేశారు.

చైనావిప్లవంపై డాక్టర్ చారి ప్రసంగం

హైదరాబాదు, ఫిబ్రవరి 10

డాక్టర్ శ్రీ పి. శ్రీనివాసాచారి "చైనా విప్లవం" అనే విషయాన్ని గురించి ఈ నెల 12 సాయంత్రం 5–30 గం॥ లకు శ్రీకృష్ణదేవరాయ గ్రంథాలయంలో ప్రసంగిస్తారు

ఆంధ్రప్రదేశ్ శాసన సభ అధ్యక్ష శ్రీ ఎ కాళేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు

పల్నాడు తాలూకా యువజన కాంగ్రెస్ ఎన్నిక

గుంటూరు, ఫిబ్రవరి 10

పల్నాడు తాలూకా యువజన కాంగ్రెస్‌కు యీ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

ప్రధాన కార్యదర్శి శ్రీ శాంతి సీతారామిరెడ్డి కార్యదర్శులు శ్రీ గూడూరు అదినారాయణ, యర్రబోతుల చిన్న వెంకయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ దార్ల రామదాసు, మద్దికర చిన్న తిమ్మారెడ్డి, షేకు జానుమహమ్మద్, ఆకుల సీతారామయ్య, ద్రోణాదుల మంగయ్య, మందపాని వెంకటరెడ్డి, దిడుగుఇందు శేఖరరావు, జిల్లా ప్రతినిధులు శ్రీ కపిలవాయి ఆంజనేయులు, కనకం పున్నయ్య

మహబూబాబాదు తాలూకాలో పంచాయితీ ఎన్నికలు సమాప్తి

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

మహబూబాబాదు, ఫిబ్రవరి 10

గత 5 వ తేదీ జరిగిన పెద్ద ముప్పారం పంచాయితీ ఎన్నికలతో తాలూకాలోని పంచాయితీ సంఘాల ఎన్నికలు పూర్తయ్యాయి.

పెద్దముప్పారం ఎన్నికలలో 5 సీట్లు కమ్యూనిస్టులకు, 4 సీట్లు కాంగ్రెసు వారికి, 8 సీట్లు స్వతంత్రులకు లభ్యమయ్యాయి.

బలపాలు. పెదనగరం గ్రామాలలో పంచాయితీ సంఘసభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

బలపాలులోని 8 సీట్లు కాంగ్రెసు వారికిలుమ కోగా పెద్దనగరంలోని 8 సీట్లు స్వతంత్రులకే దక్కాయి.

రత్నాపంచాయితీ సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా శ్రీ యుతులు షేక్ మంజూర్ అలీ కమ్యూనిసు రామనరసయ్య స్వతంత్ర ఎన్నికయ్యారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాదు ఫిబ్రవరి 10

గవర్నరు శ్రీ భీమ్ సేన్ సచార్ ఈ ఉదయం జనాభాలెక్కల సూపరింటెండెంటు శ్రీవి చంద్రశేఖర్‌ను, ఉపముఖ్యమంత్రి శ్రీ కె వి. రంగారెడ్డిని పి. డబ్ల్యు డి ఛీఫ్ ఇంజనీరు శ్రీ హార్టికర్‌ను కలుసుకున్నారు

సాయంకాలంరాజ్‌భవన్‌లో శ్రీమతి లలితాసింగ్ అధ్యక్షతన ఎడ్విన్ మౌంట్‌బాటన్ స్మారకనిధి సమితి సమావేశం జరిగింది

భారతస్కౌట్స్‌సంఘం మధ్యాసు శాఖ అధ్యక్షులు శ్రీ దయారాంను గవర్నరు దంపతులు కలుసుకున్నారు.

రాష్ట్రంలో ప్రథమంగా గవర్నరు నమోదు

(1వ పేజీ తరువాయి)

హైదరాబాద్ ఫిబ్రవరి 10

ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తరువాత తొలిసారిగా నేడు ప్రారంభమైన జనాభా లెక్కలలో గవర్నర్ శ్రీ సచార్ తన పేరును మొదట నమోదు చేయించుకున్నారు దేశంలో జనాభా లెక్కలు సేకరించడం ఇది 10 వ సారైనా ఆంధ్ర ప్రదేశ్ అవతరణ తర్వాత జనాభా లెక్కల సేకరణ జరగడం ఇదే ప్రథమం గవర్నరు తన పేరును నమోదుచేయించుకున్న సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ జనాభా లెక్కల కమిషనర్ శ్రీ ఎ. చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనరు శ్రీ శాస్త్రిగార్లు కూడా హాజరైనారు.

రాష్ట్రంలో నేటినుంచి సుమారు 3 వేలమంది గణకులు వారివారికి నిర్దేశించబడిన ప్రాంతాలలో జనాభా వివరాలను సేకరిస్తారు పట్టణాలలో ఒక్కొక్క గణకుడు 600 మంది, పల్లె ప్రాంతాలలో 750మంది వివరాలను సేకరిస్తారు. గణకులలో అధిక సంఖ్యాకులు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులే ఇళ్ళు లేని వారి భోగట్టా ఫిబ్రవరి 28 వ తేదీ రాత్రి సేకరిస్తారు అవసరమైతే మరో 2 రాత్రులపాటుకూడా వీరి వివరాలు సేకరిస్తారు వివరాలను నమోదు చెయ్యడానికి మొత్తం జిల్లాలకు 468 లక్షల చీటీలను సరఫరా చేశారు. ఇంతవరకు జరిగిన లక్కలవలెకాక ఈ సారి అదనపు భోగట్టా సేకరించడానికి ఏర్పాట్లు జరిగాయి కొన్ని గ్రామాల ఆర్థిక సాంఘిక పరిస్థితుల సర్వే షెడ్యూలు తెగల, జాతుల సర్వే గ్రామీణ పరిశ్రమల సర్వే మొదలైనవికూడా జరుగుతాయి ఇళ్లను నమోదు చెయ్యడం నంబరు వెయ్యడం వంటి కార్యక్రమం లోగడనే పూర్తయినది గృహవసతులు ఇళ్ళ కొరత జనసాంద్రత మొదలైన వివిధ రకాల భోగట్టా సేకరణకు ఇది ఉపయోగపడుతుంది

శ్రీకాకుళం విశాఖ ఏజన్సీ ప్రాంతాలలో కొండజాతి ప్రజలకు సంబంధించిన లెక్కలు ఇదివరకే సేకరించబడ్డాయి పశ

గవర్నరుప్రసంగాన్ని బహిష్కరించిన కాంగ్రెస్‌వాదులపై క్రమశిక్షణ చర్య

—:(o):—

ఉత్తరప్రదేశ్ పరిణామాలపై న్యూఢిల్లీలో అగ్రనాయకుల చర్చలు

—:(o):—

రాష్ట్రపతి దేశీయాంగ మంత్రితో గవర్నరు శ్రీ రామకృష్ణరావు సమాలోచనలు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 10

గవర్నరు ప్రసంగాన్ని బహిష్కరించిన డాక్టర్ సంపూర్ణానంద్ వర్గంపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని అధిష్ఠానవర్గం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. రాజ్యాంగాన్ని, రాష్ట్ర అధినేతను వారు అగౌరవ పరచినట్లుగా యీ వర్గాలలో భావిస్తున్నారు.

వ్యక్తులు ఎంత గొప్ప వారైనా కాంగ్రెస్‌లో ఇలాంటి వారికి తావు లేదు వారు ప్రదర్శించిన వైఖరిని క్షమించడానికికానీ, చూసిమాడనట్లు పూరుకోడానికి కాని వీలు లేదని కాంగ్రెస్‌అధిష్ఠానవర్గం భావిస్తున్నది

ఇలాంటి చర్యలను ఖండించి, క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రతిష్ఠ దెబ్బతిని, రాష్ట్రాలలో వర్గతత్వాలు పెరిగి అరాజకం ఏర్పడుతుందని అధిష్ఠానవర్గం గ్రహించింది ఇలాంటి వాటిని సహించి పూరుకుంటే కేంద్ర నాయకత్వం బలహీనమయిపోతుంది రాష్ట్రాలు తమ చిత్తానుసారం వ్యవహరిస్తాయి

ఎన్నికలు సమీపిస్తున్న యీ తరుణంలో అధిష్ఠానవర్గం తన అధికారాన్ని నుస్థిరం చేసుకోటానికితరుణం ఆసన్నమయినట్లుగా వీరు భావిస్తున్నారు

ఈనెల 18, 19 తేదీలలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలోను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలోను వీరిపై తీసుకోవలసిన క్రమశిక్షణ చర్యను పరిశీలిస్తారు.

ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు

ప్రధాని నెహ్రూ, పండిత్ పంత్ గత రాత్రి కలుసుకుని ఉత్తరలు ప్రదేశ్ పరిస్థితిని చర్చించారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది తరువాత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి పై ఉభయ నాయకులు లోను వేర్వేరుగా సంభాషించారు

ఈ పరిస్థితిపై నివేదించడానికి నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చిన గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావు రాష్ట్రపతిని, దేశీయాంగ మంత్రిని కలుసుకున్నారు

నాప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధమే

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గుప్తా వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10

ప్రభుత్వం ప్రదేశ్ పెట్టిన పొదుపు కార్యక్రమాలన్నీ ప్రచార కార్యకలాపాలు అని తోసివేయటం సమంజసం కాదని ఉత్తర ప్రదేశ్ విధాన సభలో ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తా అన్నారు.

గవర్నర్‌కు అభినందనలు తెలిపే ప్రతిపాదనపై జరుగుతున్న చర్చలో జోక్యం కల్గించుకుంటు ముఖ్యమంత్రి పైవిధంగా అన్నారు.

నూతన మంత్రి వర్గం ఏర్పాటును గురించి ప్రతి పక్షాలవారు లేవనెత్తిన విమర్శలకు జవాబు చెబుతూ శ్రీ గుప్తా ఇలా అన్నారు:

"ఢిల్లీ నాయకుల ప్రోత్సాహంపై ఎవ్వరూ యిక్కడ నాయకులుగాలేరు శాసన సభ కాంగ్రెసు పక్షం మన్న ఏకగ్రీవంగా నాయకుడుగా ఎన్నుకున్నది ఇందులో 'అప్రజాస్వామికం' ఏమీలేదు".

శ్రీ సంపూర్ణానంద ప్రభుత్వం అనుసరించిన విధానాలపై జరిగిన విమర్శను గురించి ప్రస్తావిస్తూ. అదీ యిదీ గూడా కాంగ్రెసు ప్రభుత్వమే అంటూ, సంపూర్ణానంద ప్రభుత్వ విధానాలనే తన ప్రభుత్వము గూడా అనుసరిస్తుందన్నారు

తీర్మానంపై జరిగిన వోటింగులో సంపూరానంద వర్గంవారు మంత్రివర్గానికి అనుకూలంగానే ఓటు చేశారు.

సింహళంలో లంచగొండులు

ఏడేండ్లు పొరసత్వం రద్దు చేసే బిల్లు ప్రతిపాదన

కొలంబో, ఫిబ్రవరి 9

లంచాల విచారణ సంఘం నేరస్తుడుగా నియమించిన వ్యక్తి సుప్రీమ్‌కోర్టులో అప్పీలు చేసుకొనే హక్కును కల్పించే ఒక బిల్లును సింహళ ప్రభుత్వం నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టింది

ఈ బిల్లు ప్రకారం లంచాల విచారణ సంఘంవారు ప్రకటించిన తర్వాత 60 రోజులలోగా అప్పీలు చేసుకోటానికి అవకాశం ఉంది.

సుప్రీంకోర్టు అప్పీలు తోసివేసిన లేక నిందితుడు అసలు అప్పీలు చేసుకొనక పోయినా,ఆవ్యక్తి పౌర హక్కులు ఏడేళ్ళవరకు రద్దవుతాయి

బాన్సవాడలో స్వతంత్రపార్టీ స్థాపన

బాన్సవాడ, ఫిబ్రవరి 9

నిజాంబాదు జిల్లా బాన్సవాడ తాలూకా స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీ కె శేషావార్యులు గారధ్యక్షతన జరిపి స్థానిక పార్టీ కార్యాలయాన్ని యెర్పాటు చేశారు. పై సమావేశంలో జిల్లా అధ్యక్షులు పార్టి నియమాలు, సిద్ధాంతాలను గురించి చెప్పుతూ, కాంగ్రెసు పాలనలో నేడు జరుగుతున్న అన్యాయ అక్రమాలను యెదిరించాలంటే స్వతంత్రపార్టీలో చేరి, రాబోయే ఎన్నికలలో స్వతంత్రపార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు రైతులను, కూలీలను, వ్యాపారస్తులను అన్నతంత్రులుగా చేయుచున్న కాంగ్రెసును యెదిరించి ఎన్నికలలో ఓడించాలన్నారు.

యిదిగువ తాలూకా కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ కోనేరు సుందరరామయ్య ఉపాధ్యక్షులు శ్రీ డి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి శ్రీ సాయపనేని భద్రయ్య, సహాయ కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ, సభ్యులు యలమంచల సత్యనారాయణ, కొడాలి బసవయ్య, యాకూబ్, కృష్ణారావు, హనుమంతరెడ్డి, సి హెచ్. కోటేశ్వరరావు, కోనేరు మధుసూధనరావు గార్లు.

కార్యదర్శి శ్రీ సాయపనేని భద్రయ్య అభివందనములతో సమావేశం ముగిసినది.

క్రీడా భూమి

వెస్టిండీస్‌చే 8 వికెట్లకు 252 పరుగులు

చివర్కి క్రికెట్ జెసు పోటీలో

మెల్బోర్న్ ఫిబ్రవరి 10

నేడు ఇక్కడ వెస్టిండీస్, ఆస్ట్రేలియాలమధ్య ప్రారంభమైన చివరి క్రికెట్ టెసు పోటీలో ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్‌జటు 8 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది.

సోకురువివరాలు:—

కానాన్‌హాంట్	31
స్మిత్	11
కన్హాయ్	38
సోబర్స్	64
వోరక్	19
లాక్షీ	41
అలెగ్జాండర్	11
సాలమన్(నాటవుట్)	21
బర్క్ (నాటవుట్)	5
ఎక్స్‌ట్రాలు	9

మొత్తం —— 252(8వికెట్లకు)

వికెట్లపతనం.-
1/18, 2/75, 3/81/, 4/107, 5/200; 6/204 7/2,21, 8/235

స్పోర్టింగ్‌క్లబ్ వార్షికోత్సవం

కర్నూలు, ఫిబ్రవరి 10

కర్నూలు స్పోర్టింగు క్లబ్‌వారి పదియవ వార్షికోత్సవము ఇటీవల జిలాకలెక్టరు శ్రీ జి నారాయణరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది క్లబ్ కార్యదర్శి వార్షిక నివేదికలను చదువుచు క్లబ్ మోటారు కార్మికుల కొరకై పనిచేయుచున్న దనియు జిల్లాలో జరుగు ప్రతి టూర్నమెంటు సందును సభ్యులు ఫుట్‌బాల్, హాకీ. వండెబులలో పాల్గొను చున్నారనియు, యెక్కువద్రవ్యసహాయ వ్యవసహాయములేని కారణమున తమ పనిఉంటుపడుచున్నదని తెలియ చేశారు.

క్లబ్ అధ్యక్షులగుశ్రీ మాబూబ్‌అలీఖాన్ యం.యల్ ఏ గారు సంఘము చేయుపనులను వివరించారు.

జిల్లా కలెక్టరుగారు సంఘమువారు చేయుచున్న పనులను శ్లాఘించుచు క్లబ్‌కు రూ 200/-బహుమతిగా జిల్లా క్రీడాసంఘమునుంచి యిచ్చుటకు ప్రకటించారు.

క్లబ్ అధ్యక్షుడగు శ్రీ మహబూబ్ అలీఖాన్‌గారు పురపాలక సంఘ అధ్యక్షులుగాన కమీషనరు గారితో చర్చించి మున్సిపల్ ఫండునుండి మరి రూ. 200/-యిచ్చుటకు తమ సమ్మతిని తెలిపిరి. శ్రీ కానుల తిమ్మయ్య తదుపరి మాట్లాడారు.

శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారి వందనములతో సమావేశము ముగిసింది.

సుడాన్ - రష్యాల ఘర్షణ

మారణాయుధాల రవాణా నౌకకు ఖార్టూమ్ ప్రభుత్వం అవరోధం కల్పించితే పొసగే సూచన

లండన్, ఫిబ్రవరి 10

రష్యా మారణాయుధాలను శ్రీ లుమంబా అనుయాయి ప్రభుత్వానికి సరఫరా చేయడానికి, ఒక నౌక బయలుదేరింది. ఇలాంటి రవాణా తమ రేవులదాటా జరుగరాదని సుడాన్ ప్రకటించింది. ఈ సమస్య కారణంగా ఇరుదేశాలమధ్య ఘర్షణ పొసగే సూచన కానవస్తున్నదని అభిజ్ఞులంటున్నారు.

మారణాయుధాలు నింపుకున్న ఒక రష్యన్ నౌక ఎర్ర సముద్రంలో ప్రవేశించి సుడాన్ రేవువైపు పయనిస్తున్నది. ఆ నౌక ఇంధన తైలాదులకోసం సుడాన్‌రేవులో ఆగవలసియున్నది సుడాన్ ప్రభుత్వం ఇందుకు అవరోధాలు కల్పిస్తే అటోయిటో తేల్చుకోవలసిందేనని రష్యా దృఢనిశ్చయంతో వ్యవహరిస్తున్నదని ఇయిరోసుంచి వార్తలు వస్తున్నాయి

సాటనేవిల్లీలోని శ్రీ గిజెంగా ప్రభుత్వానికి సహాయంగా ఈ ఆయుధ నౌకను వెళ్ళనివ్వవలసిందని. సుడాన్ ప్రభుత్వాన్ని దౌత్యప్రతినిధులుపత్తిడిచేస్తున్నారు.కాని ప్రధాని శ్రీ అబ్బేద్ యీ వత్తిడికి లొంగడం లేదు

రష్యన్ నౌక ఒడెస్సా రేవునుంచి బైలుదేరి, సుడాన్ "తటస్థ" వైఖరిని తెగతెంపులు చెయడానికే, సుడాన్ రేవువైపు వెళుతున్నదని రాజకీయ పరిశీలకు లంటున్నారు,

అస్కికా రేవులో సుడాన్‌రేవులో తప్ప మిగతా వన్నీ బ్రిటన్ లేక ఫ్రెంచి ప్రభుత్వాల అధీనంలో ఉన్నాయి.

అమ్మకమునకు

సూపర్ సింప్లెక్స్ ప్రొజక్టర్లు పీక్‌లెస్ మాగ్నార్క్ లాంపులతో, సహా మంచి పర్కింగ్ కండిషన్‌లో నున్న ఆర్ సి. ఎ. ఒరిజినల్ సౌండ్ సిస్టమ్ అమ్మకానికి గలదు. వివరాలకు, మేనేజర్, ప్లాజా సినిమా సికిందరాబాదు.

ఆంధ్రప్రదేశ్‌లో ఒకే ఒక ఫ్యాక్టరీ



ది జ్యూపిటర్ రోలింగ్ షట్టర్స్‌అండ్ ఇంజనీరింగ్‌వర్క్సు
1/7/176 బాకారం హైదరాబాద్
ఫోన్ కేరాఫ్-28828

ఉత్తరప్రదేశ్ పై చైనా గూఢచారి విమానాలు

—:(o):—

పికింగ్‌కు భారత ప్రభుత్వం తీవ్ర అధిక్షేపణ తెలిపే సూచన

న్యూఢిల్లి, ఫిబ్రవరి10

టిబెటులో స్థావరం ఏర్పరచుకున్న చైనా గూఢచారి విమానాలు మళ్ళీ భారత భూభాగంపైకి రహస్యంగాఎగిరివస్తున్నాయనీ; భారత ప్రభుత్వం లోగడ తీవ్రనిరసన తెలియజేసినా చైనా ఈగూడచారి దుశ్చర్యలను మానలేదని తెలుస్తున్నది.

ఇటీవలి నెలల్లో చైనా గూఢచారి విమానాలు మూడు సార్లు మన గగన పరిధి నతిక్రమించి. ఉత్తరప్రదేశ్ పైకి ఎగిరివచ్చాయని సరిహద్దుల నుంచి వార్తలు చిరాయి

ఈ విషయమయి భారతప్రభుత్వం మరొకసారి చైనా ప్రభుత్వానికి అధిక్షేపణ తెలుపనున్నదని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది

భారత - చైనా సరిహద్దు రేఖనిడివి 2,500 మైళ్ళు. 1959 డిసెంబరు నుండి 1960 సెప్టెంబరు వరకు చైనా గూఢచారి విమానాలు మన గగన పరిధిని 102సార్లు అతిక్రమించినట్లు, మన గస్తీ దళాలు నివేదించి వున్నాయి.

1960 నవంబరు నుంచి 1961 జనవరి వరకు మళ్ళీ మూడు సార్లు ఈ దుశ్చర్య జరిపాయని ఇపుడు తెలుస్తున్నది.

లోగడ ఈ దుశ్చర్యలు ఎక్కువగా తూర్పు (నేఫా ప్రాంతం), పశ్చిమ (లడఖ్ ప్రాంతం) సరిహద్దులపైననే జరిగిన సంగతి గమనించవలసిన విశేషం.

ఈ గగన పరిధి అతిక్రమణలు- మన సరిహద్దుల రక్షణకు మనం చేస్తున్న ఏర్పాట్లు ఎలాంటివో విపరంగా తెలుసుకోడానికి జరుగుతున్నాయని అభిజ్ఞులంటున్నారు.

చైనా యెత్తులు

ఇప్పుడుచైనాతనస్వాధీని సరిహద్దు రేఖ మధ్యప్రాంతం ప్రాంతం కేంద్రీకరించిందని మనం భావించవచ్చు. లోగడ జరిగిన 10దుశ్చర్యల సందర్భంలో రెండు సార్లుమాత్రమే చైనా గూఢచారి విమానాలు ఉత్తరప్రదేశ్ పైకి ఎగిరాయి.

భారతదేశం లోగడ తలిపిన అధిక్షేపణలకు చైనానమాధానమిస్తూ తమ విమానాలిప్పుడూ భారత గగన పరిధిని అతిక్రమించనేలేదని బుకాయించింది.

జనాభా లెక్కల సందర్భంగా వేళ మార్పులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10

నేటినుంచి జనాభా లెక్కల సేకరణ జరుగుతున్నందున విద్యాలయాలు, కళాశాలలు అన్నీగూడా ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు నడుస్తాయి ఈ మార్పు చెందిన విద్యాలయాలవేళల కనుగుణంగా విద్యార్థుల సౌకర్యం కొసం నగరంలో నడుపుతున్న ప్రత్యేక బస్సు ప్రయాణాల వేళలలోగూడా మార్పులు చేశారు.

10 వ దిగ్విజయ సంయుక్త వారం!

ఎ. వి. ఎమ్. వారి

* బిందియా *

ప్రభాత్-హైదరాబాద్ అలంకార్-సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

13-2-61 న మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 1-30 కు ప్రత్యేక ఆట గలదు

10 వ సంయుక్తవారం!

త్యాగంలో ఆనందమున్నది కాని అత్యాగం పదిమందిని బ్రతికిస్తే అందులో పరమార్థ మున్నది. అత్యాగమేమిటో మీరు అన్నపూర్ణావారి

వెలుగు నీడలు లో చూడండి!

నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు జగ్గయ్య, రేలంగి, గిరిజ

దీపక్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్

ఆటల సమయాలు - 2-15 6-00 9-30

సోమవారంనాడు రెండు థియేటర్లలో రాత్రి 1-00 గంటకు ప్రత్యేక ఆట గలదు

— నవయుగ రిలీజ్ —

నేడే మధ్యాహ్నం 12-30 బ్రహ్మాండమైన విడుదల!

*ఉత్తమ సంగీత హస్వరస భరితమైన చిత్రం .....

*ఇంగ్లీషు బినాకా గీత్‌మాలాలో ఉన్నత స్థానాన్నలంకరించిన ఇక్బాల్ సింగ్ పాడిన ఈ హిందీ చిత్రంలోని ఇంగ్లీషుపాట"ఓ బాంబ్‌షెల్ బేబి అఫ్ బాంబే" మిమ్మల్ని తన్మయుల్ని చేస్తుంది.

ప్రభాత్ ఫిలిమ్స్‌వారి

ఏక్ ఫూల్ చార్ కాంటె

దర్శకత్వం భాపీసోని | పాటలు శైలేంద్ర, హసరత్ | సంగీతం శంకర్ జైకిషన్

సునీల్‌దత్, పహీదారెహమాన్, జానీవాకర్, ధుమాల్, డేవిడ్, రషీద్‌ఖాన్, తుఖాతుఖా, సులోచన, ఇక్బాల్‌సింగ్, మోహన్‌చోటి.

లిబర్టీ బషీర్‌బాగ్ | ప్రకాశ్ మంగల్‌హాట్

నేడు, రేపు, ఎల్లుండి 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

సోమవారంనాడు రెండు థియేటర్లలో రాత్రి 12-30 గంటలకు ప్రత్యేక ఆట గలదు.

ఉన్నత తరగతులకు ఆటల సమయాలలో ఎడ్వాన్సు బుకింగ్ గలదు.

తర్వాత చిత్రం: ప్యారడైజ్-సికిందరాబాద్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

భారత కమ్యూనిస్టులలో భిన్నాభిప్రాయాలు

(ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లి, ఫిబ్రవరి 10

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం - అగ్ర నాయకుల మధ్య తీవ్రవిభేదాలకారు మేఘాల క్రింద - నిన్నటి నుంచి ఇక్కడ సమావేశమౌతున్నది. వచ్చే ఎన్నికల దృష్ట్యా ఈ పార్టీ రూపొందించు కోవలసిన ముఖ్య విధానాలు, కార్యక్రమాలను తయారు చేసే ఉప సంఘాల నివేదికలు కూడా ఏకాభిప్రాయ పూర్వకంగా లేవని తెలుస్తున్నది. ఈ పార్టీ ఉప సంఘాలలో ఇంతటి తీవ్ర విభేదాలింతవర కెన్నడూ ఏర్పడలేదనీ పరిశీలకు లంటున్నారు. శ్రీ సుందరయ్య మళ్ళీ గెరిల్లా చర్యలే అనుసరణీయం అంటున్నారట.

ఇప్పటి కార్యవర్గ సమావేశాలు మొత్తం అయిదు రోజులు జరుగుతాయి ఫిబ్రవరి 15 నుంచి ఇక్కడ సమావేశం కానున్న జాతీయమండలి ఏప్రిల్‌లో విజయవాడలో జరుగనున్న సర్వసభ్య సమావేశం చర్చించి ఆమోదించవలసిన ముఖ్య విధానాలు, కార్యక్రమం, ఎన్నికల ప్రణాళిక మొదలైనవన్నీ ఈ కార్యవర్గ సమావేశమే తయారుచేసి నిర్దేశించవలసివుంది.

మొదటి రోజు సమావేశం సమారు 90 నిముషాలసేపు జరిగింది. శ్రీయుతులు అజయఘోష్, డాంగే, సంబూద్రిపాద్, భూపేష్‌గుప్తా,జ్యోతిబాసు, రణదివే, పి. సి. జోషి, సర్దేశాయ్, జడ్. ఎ. అహ్మద్ హాజరైన ఈ సమావేశంలో చర్చనీయాంశక్రమం (ఎజెండా) తయారు చేశారు.

జాతీయ మండలి ఇటీవల బొంబాయిలో సమావేశమై ఏర్పాటు చేసిన నాలుగు ఉపసంఘాల నివేదికలను యీ సమావేశం పరిశీలిస్తుంది. రాజకీయోపసంఘానికి శ్రీ అజయ ఘోష్,వ్యవస్థానిర్మాణసంఘానికి శ్రీ సంబూద్రిపాద్, కార్యక్రమ సంఘానికి శ్రీ డాంగే, వ్యవసాయిక సంఘానికి శ్రీ ఎ కె గోపాలన్ అధ్యక్షులు.

ఉపసంఘాల అనైక్యత

ఈ ఉపసంఘాలు ఏకాభిప్రాయ నివేదికలనుతయారు చేయలేకపోయాయని, ప్రతినివేదికకు విన్నభిప్రాయ ప్రకటనలు ఎక్కువగా ఉన్నాయనీ, ఇలాంటి నివేదికలు విస్తృత సమావేశాల్లో చర్చకువస్తే పార్టీ సభ్యులలో కూడా తీవ్రవిభేదాలు, అరోమయ నెత ఏర్పడగలవని అగ్రనాయకులు ఆందోళన పడుతున్నారు. అందువల్ల ఉపసంఘాల సభ్యులందరూ ఆయా అంశాలపై ఏకాభిప్రాయం ప్రకటించేటట్లు నివేదికలను సంస్కరించి మళ్ళీదూపొందింప జేయడానికి కార్యవర్గం ప్రయత్నిస్తున్నది,

ఈ విభేదాల వల్ల అగ్రనాయకులు మూడు వర్గాలుగా విడిపోయారని రూఢిగా చెబుతున్నారు. అటు శ్రీ డాంగే వైఖరిని సమర్థించే జాతీయవాద వర్గం, శ్రీ రణదివే, శ్రీ భూపేష్ గుప్తాల ధోరణి ననుసరించే వారు అతివాద వర్గం ఈ రెండుటికి మధ్యేమార్గం అవలంబించేవారు శ్రీ అజయఘోష్ వర్గం.

సిద్ధాంత విభేదాలు

భారత - చైనా సరిహద్దు వివాదం, నెహ్రూ ప్రభుత్వం పట్ల పార్టీ అనుసరించవలసిన వైఖరి, అమృతసర్ సిద్ధాంత సమంజ సత్వం మున్నగు అంశాల పైననే ఈ విభేదాలు తీవ్ర రూపం దాల్చాయని తెలుస్తున్నది. మొదటి రెండు అంశాలపై భేదాభిప్రాయాలలా వున్నాయో ఇటీవలనే "ఆంధ్రభూమి" ప్రకటించింది.

"అమృతసర్ సిద్ధాంతం"- కమ్యూనిస్టుపార్టి ప్రజాస్వామిక పద్ధతుల్లో చట్టాల కనుగుణంగా వ్యవహరిస్తూ, ప్రజాస్వామ్య మార్గాల ద్వారానే జనబలం, అధికారం హస్తగతం చేసుకోవాలని చెబుతున్నది. ఈ సిద్ధాంతాన్ని ఆమోదించటం వల్ల "కమ్యూనిస్టు మహా బవ పరిణామాలకే" ఆమోదం కలిగిందని తీవ్రవాదులు ఏవగిస్తున్నారట.

పశ్చిమ బెంగాలు పార్టీ

పశ్చిమ బెంగాలు కమ్యూనిస్టు పార్టీ భారత - చైనా సరిహద్దు సమస్యపై హర్షిగా చైనాను సమర్థించే తీర్మానంచేసి, భారతపార్టీ విధానాన్ని ధిక్కరించినదం మరొక తీవ్రసమస్యగా తయారయింది పశ్చిమ బెంగాలు పార్టి ఇటీవల పెకింగ్ వెళ్ళివచ్చిన నేతనాయకులు శ్రీ భవానీసేన్, శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ వంటి వారి పెత్తనానికి లోనైనాయని అగ్రనాయకులంటున్నారు. ఈ రాష్ట్రపార్టీ పార్లమెంటరీ విధానాలను విడిచివుచ్చి, ప్రజోద్యమాలద్వారా బలపడి, ప్రభుత్వాన్ని చేపట్టాలని వాదిస్తున్నది.

సుందరయ్య వ్యతిరేకత

ఆంధ్రపార్టీలో శ్రీ సుందరయ్య వర్గం కేంద్రపార్టీ అగ్రనాయకుల విధానాలపట్ల తీవ్ర వ్యతిరేకతను వెలిబుచ్చిందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. శ్రీ సుందరయ్య పశ్చిమబెంగాలు పార్టీ వైఖరిని సమర్థిస్తూ ఉద్యమం, ఆందోళన, గెరిల్లాచర్యలుమాత్రమే అనుసరణీయాలని ఉద్ఘాటిస్తున్నారట

మాస్కోలో జరిగిన అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో నిదేశాంగ వ్యవహారాలపైచైనా ఏకాభిప్రాయింకుదురుతుందని సభ్యు లాశించారు. కాని వైదేశిక నీతిపైననే విభేదాలు మునుపటికంటె ఎక్కువయ్యాయి.

"నెహ్రూ ప్రభుత్వాన్ని సమర్థించాలా, వ్యతిరేకించాలా" అనే సమస్య కమ్యూనిస్టుపార్టీ భవిష్యత్తును నిర్ణయించేదిగా వుంది. ఈ సమస్యను తేల్చుకునేముందు మాస్కో సమావేశం "జాతీయ ప్రజాస్వామ్యం" అన్న సిద్ధాంతానికి సరైన అర్థమేమిటో భారత కమ్యూనిస్టుపార్టీ తెల్సుకోవలసివుంటుంది.

పట్టే సాధారణ ఎన్నికలలో ఇతర పార్టీలతో పొత్తులు, ఒప్పందాల విషయమై కూడ ఈ కార్యవర్గ సమావేశాలు ఒక నిశ్చిత ప్రతిపాదన చేయవలసి వుంటుంది.

రష్యాస్పుత్నిక్ విచ్ఛిన్నమైంది

అమెరికా వైమానిక దళాధిపతి శ్రీ కూపర్ ప్రకటన

శాండిగో, కాలిఫోర్నియా ఫిబ్రవరి 10

సోవియట్‌రష్యా ప్రయోగించిన 7వ స్పుత్నిక్ ముక్కలు ముక్కలుగా విచ్ఛిన్నమైందని, అశకలాలు అంతరిక్షంలో తలక్రిందులుగా తిరుగుతున్నాయని ఉత్తర అమెరికా విమాన దళాధికారి జనరల్ కూపర్ గత రాత్రి ప్రకటించారు.

తన అధిపత్యంలోఉన్న వ్యోమ పరిశోధనాలయాల్లో యీ స్పుత్నిక్ ముక్కలను గుర్తుపట్టినట్లుగా కూడా వారు చెప్పారు.

నార్ఫోక్‌లోని అమెరికా నావికా కేంద్రానికి 40 మైళ్ళదూరంలో మొన్న ఒక గుర్తు తెలియని జలాంతర్గామి కనిపించిందనీ, అమెరికా తీరంలో ప్రతినిత్యం గుర్తుతెలియని జలాంతర్గాములు సంచరిస్తున్నాయనీ అయన వెల్లడించారు.

సోవియట్‌సైనిక నాయకుల సమావేశానికి హాజరయేందుకు జనరల్ కోర్ ఇక్కడికి వచ్చారు.

Printed by K R Pattabhiram B A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K R Nandagopal I M E E for the Proprietors 'Andhra Bhoomi" Editor- P Nageshwara Rao.

వ్యాపార సరళి

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

(ఫోన్ : 4255)

100 కిలోగ్రాముల తూకంలో శుక్రవారం, 10-2-1961

సన్న బియ్యం	63 00	75.00
సన్నబియ్యం కొ॥	58-00	65 00
ముతక బి॥	52 00	58-00
అక్కుళ్ళు(కొ॥)	52.00	54-00
అక్కుళ్ళు (పా॥)	57 00	60 00
19 నెంబరు బి॥	54 00	56 00
24 నెం. బి॥	63 00	65 00
యస్.కె.కె. బి॥	61 00	65.00
కునుము బి॥	55.00	59.00
కె. 12 బి॥		
డి. బి.	60.00	61.00
తెల్ల జొన్నలు	39 00	43.00
చట్టి జొన్నలు	29.00	38.00
పచ్చ జొ॥	31.50	32.50
వనువు	90 00	92.00
కందులు	38 00	38 50
ఎర్ర కందులు	32 50	33 00
పెసలు	52 00	52.50
మినుములు	53 00	54 00
పెసరలు	44 00	45 50
ఉలవలు	31.00	32.00
బెల్లం	28 00	34.00
మిర్చి	100 00	146.00
చింతపండు	53 00	75.00
ఉలిగడ్డ	13 00	16 00
గోధుమ	58 50	65 00
కుసుమలు	52 00	54.00
నువ్వులు	125 00	142 00
అముదాలు	62.00	63.00
పత్తిగింజలు	34.50	35.00
నూనె 10 కి.గ్రా	19.00	—
పెద కందిపప్పు	54.00	55 00
చిన్నకందిపప్పు	48.00	50 00
మినప పప్పు	69 00	71.00
పైసరపప్పు	66 00	68 00
పెసర పప్పు	55 00	57.00
శిరిశనగపప్పు	49.00	50 00
ఇంకపప్పు	35 00	36 00
ధనియాలు	85 00	90 00
ఇలాచికాయ	65 00	66.00

దెబ్బడి భూమయ్య నారాయణ వెండి బంగారం నగలవర్తకులు సిద్దంబర్ బజార్

(ఫోన్ 5260)

శుద్ధపు బంగారం	141-75
కిసాన్ మార్కు బిళ్ళ	142.00
వెండి వంద తులాలకు	244-50
,, తు 1 కి	2-47
నవరసు	98-00

బొంబాయి మార్కెట్టు

సా॥ 5-30 ముగింపు ధరలు

బొంబాయి ఫిబ్రవరి 10

వెండి (రెడి)	208 90
వాయిదా	208.30
బంగారం (రెడి)	122.90
వాయిదా	122 75
నవరసు	93-25

ప్రతి రెడి (క్వింటల్‌దర)

బెంగాల్ దేశీరు	211 00 269 00

(పై ధర ఎగుమతుల కొనమే)

ధోలేరా	210.00 222 00
జరిల్లా	238 00 264 00
విజయాబోచ్	257-00 265.00

విదేశీ

కార్నాక్	1825 00 2100.00
నూడాన్	1525 00 2050.00
అమెరికా	1225 00 1230 00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1265 00 1270.00

నూనెగింజలు (వాయిదా)

అముదాలు (మే)	170 80
వేరుసెనగ (ఫిబ్రవరి)	220 00
అవిశె (మే)	34.25
పత్తి గింజలు (మే)	89.25

నూనె గింజలు (రెడీ)

వేరుసెనగ పెద్దది	48.25
,, (నిజాం)	49 52
కోర మాండల్	50 50
అవిశె (పెదవి)	34.00
(చిన్నవి)	32-75
అముదాలు (మద్రాసు)	33.37
(పెదవి)	32.00
వేరుశనగ నూనె.. (రెడీ)	20 25
అవిసెనూనె (రెడీ)	15 90
ఆముదం మొదటి పట్టు	15 20
రెండవ రకం	14.80
కొబ్బరి నూనె	26 50
కర్పూరం (రెడీ)	17.50
లవంగాలు (,,)	247 00
మిరియాలు (,,)	206 00
పొదరసం (,,)	2350 00
రాగి (తుక్కు)	200.00
సీసం	68 00
తుత్తునాగం	168 00
తగరం (రెడీ)	119 00
,, (ఫిబ్రవరి)	121.75

అల్యూమినియం (రెడీ)

150 డి ఇటలీ	13.77
120 ,,	13 64
150 డి జపాను	16.25
120 ,,	13.77